నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
ఆదివారం | మార్చి 10, 2024 | www.navatelangana.com

నేడు వరంగల్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాక



నవతెలంగాణ-వరంగల్

వరంగల్, హన్మకొండ నగరాలకు రెవిన్యూ, గృహ సమాచార, ప్రజాసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రానున్నారు. నగరంలో అటవీ, పర్యాటక, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన లు ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఆదివారం ఉదయం 7.30 గంటలకు హిమాయత్ సాగర్ నుండి బయలు దేరి ఉదయం 10గంటలకు హన్మకొండ కాకతీయ యూనివర్సిటీకి చేరి కే హబ్, పీవీ నరసింహారావు నాలెడ్జి సెంటర్, ఎస్టీ ఉమెన్ హాస్టల్, వీసీ చాంబర్ రెండవ ఫ్లోర్ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్, డైనింగ్‌హాల్ హాస్టల్, సిసిరోడ్స్, నిర్మాణ అభివృద్ధి పనులకు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎంబీఏ ఫస్ట్ ఫ్లోర్ భవన నిర్మాణం ప్రారంభోత్స వాలు చేయనున్నారు. రాష్ట్ర తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ మినిస్ట్రీ బాల బాలికల హాస్టల్, వికలాంగుల హాస్టల్,18 ఫీట్‌రోడ్‌ను 64 ఫీట్ రోడ్ వైండింగ్, కాంపౌండ్ వాల్ కేయూ క్యాంపస్ శంకుస్థాపనలు చేయనున్నారు. హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ నుండి రోడ్డు మార్గం ద్వారా 11:30 గంటలకు ఉరుసు వద్ద కాజీపేట జంక్షన్ సుందరికరణ, క్యూసి ఆఫీస్ జీడబ్ల్యుఎంసీ వడ్డేపల్లి, వెంకటట్రామా, నాయిడు పెట్రోల్ పంపు, టీటీడీ జంక్షన్ సుందరీకరణ అభివృద్ధికి శంకుస్థాపన చేసిన అనంతరం 11.30 గంట వరకు బాలసముద్రంలోని చిల్డ్రన్‌పార్క్ అభివృద్ధి శంకుస్థాపన, ఎంజీఎం హాస్పిటల్ పీడియాట్రిక్ బ్లాక్‌లో చిల్డ్రన్స్ పరికరాలను కల్పించుటకు శంకుస్థాపన, ఎస్ఎస్ఎం క్లబ్‌లో సికేఎం డివైడర్, బాలాజీ నగర్ జంక్షన్ అభివృద్ధి పనుల శంకుస్థాపన, పాత ఈఎల్ఎస్ఆర్ గోవిందరాజ్ గుట్ట ఈఎల్ఎస్ఆర్ నిర్మాణానికి శంకుస్థాపన, 34వ డివిజన్ శివనగర్ మెట్లబావి పనులకు శంకుస్థాపన, పుప్పలగుట్ట ఈఎల్ఎస్ఆర్ 1500 కేఎల్ శంకుస్థాపన, వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఐడిఓసి దగ్గర ప్లాంటేషన్ అభివద్ధికి శంకుస్థాపన, మధ్యాహ్నం 1 గంటలకు లంచ్ అనంతరం 2 గంటలకు ఉర్సుగుట్ట నుండి భద్రాచలంకు బయలుదేరనున్నారు.

వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిగా 'దొమ్మాటి'

- 'రేవంత్'తో సాన్నిహిత్యమే..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిగా దొమ్మాటి సాంబయ్యను ఎంపిక చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. త్వరలోనే ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రకటించే అవకాశముంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్ పేరును ఖరారు చేసిన విషయం విదితమే. ఈక్రమంలో రెండో జాబితాలో 'దొమ్మాటి' పేరును ఖరారుచేసే అవకాశాలు అధికంగా వున్నాయి. 2017లో రేవంత్‌రెడ్డి, వేం నరేందర్‌రెడ్డి, సీతక్కతోపాటు దొమ్మాటి సాంబయ్య కూడా కాంగ్రెస్‌లో చేరిన విషయం విదితమే.

వరంగల్ పార్లమెంటు (ఎస్సీ) నియోజకవర్గం కాంగ్రెస్‌అభ్యర్థిగా దొమ్మాటి సాంబయ్య పేరు ఖరారైనట్లు విశ్వసనీయంగా తెలిసింది. పోలీసు శాఖలో ఇన్స్‌పెక్టర్‌గా పనిచేసిన దొమ్మాటి సాంబయ్య స్వగ్రామం పరకాల నియోజకవర్గం పరకాల మండలం మల్లక్కపల్లి. ఉద్యోగానికి రాజీనామా చేసి 2004లో టిడిపిలో చేరడం ద్వారా రాజకీయ ఆరంగేట్రం చేశారు. తొలుత మల్లక్కపల్లి సర్పంచ్‌గా ఎన్నికై పరకాల మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా పనిచేశారు. టిడిపిలో చేరాక 2004లో పరకాల (ఎస్సీ) నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2009లో వరంగల్ లోక్‌సభ టిడిపి అభ్యర్థిగా పోటీచేసి ఓటమి చవిచూశారు. ఈ ఎన్నికల్లో 'దొమ్మాటి'కి 1.35 లక్షల ఓట్లు వచ్చాయి. 2014లో స్టేషన్‌ఘన్‌పూర్‌లో టిడిపి అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. 2015లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరిన సాంబయ్య తిరిగి టిడిపిలో చేరారు. 2017లో రేవంత్‌రెడ్డి, వేం నరేందర్‌రెడ్డి, సీతక్కతోపాటు కాంగ్రెస్‌లో చేరారు.

రేవంత్‌తో సాన్నిహిత్యమే ..

సీఎం రేవంత్‌రెడ్డితో వున్న సాన్నిహిత్యమే దొమ్మాటి సాంబయ్యకు వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్‌టికెట్ దక్కడానికి కారణమైందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. కష్టకాలంలో రేవంత్‌రెడ్డితో నడవడం, రేవంత్‌తోనే కాంగ్రెస్‌లో చేరడంతో 'దొమ్మాటి'కి కలిసొచ్చింది. స్టేషన్‌ఘన్‌పూర్ అసెంబ్లీ టికెట్‌నాశించినా భంగపడ్డ అనంతరం వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ టికెట్ దక్కడం 'దొమ్మాటి'కి ఊరటనిచ్చింది.

ఎట్టకేలకు అభ్యర్థిత్వం దక్కించుకున్న 'దొమ్మాటి'

శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేశాక, త్వరలో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్‌లకు విపరీత మైన డిమాండ్ పెరిగింది. దీంతో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టికెట్‌కు తీవ్ర పోటీ నెలకొంది. 42 మంది అభ్యర్థులు టిపిసిసికి పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న విషయం విదితమే. పలువురు ఉన్నత ఉద్యోగాల్లో వున్న వారు సైతం కాంగ్రెస్ టికెట్‌నాశించారు. చివరకు స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి సింగాపురం ఇందిరా, దొమ్మాటి సాంబయ్యల మధ్య తీవ్రపోటీ నెలకొంది. ఎట్టకేలకు 'దొమ్మాటి' పేరును మాత్రమే ఖరారు చేసి సెంట్రల్ ఎలక్షన్ కమిటీకి పంపినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అతిత్వరలో కాంగ్రెస్ పార్టీ రెండో జాబితాను ప్రకటించే అవకాశముంది. ఈ జాబితాలో వరంగల్ పార్లమెంటు టికెట్‌ను ఖరారు చేస్తారని తెలుస్తుంది. తొలి జాబితాలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్ పేరును ప్రకటించిన విషయం విదితమే.

పోటీ అధికం..

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిత్వం కోసం తీవ్ర పోటీ ఏర్పడిన విషయం తెలిసిందే. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం లోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 6 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించడంతో ఈ పార్లమెంటు నియోజకవర్గానికి డిమాండ్ తీవ్రంగా పెరిగింది. వరంగల్ పశ్చిమ, వరంగల్‌తూర్పు, వర్ధన్నపేట, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాలు ఈ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో వుండగా, కేవలం స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో మాత్రమే బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి విజయం సాధించారు. మిగిలిన నియోజకవర్గాలన్నీ కాంగ్రెస్ వశమయ్యాయి. దీంతో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్‌కు భారీ డిమాండ్ పెరిగింది. పలుదఫాలుగా చర్చలు జరిపిన అనంతరం 'దొమ్మాటి' పేరును మాత్రమే ఖరారు చేసి కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీకి పంపినట్లు తెలియడంతో 'దొమ్మాటి' అనుచరుల్లో హర్షాతిరేకం వ్యక్తమవుతుంది.

బీఆర్ఎస్ నుండి కొనసాగుతున్న వలసలు



- ఉద్యమపార్టీలో తీవ్ర గందరగోళం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ నుండి భారీగా వలసలు ప్రారంభమయ్యాయి. శాసనసభ ఎన్నికల్లో ఓడిపోవడందో స్థానిక ప్రజాప్రతినిధులు మొదలు ఎమ్మెల్యేలు, ఎంపీలు సైతం వరుసగా బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. తాజాగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, కడియం శ్రీహరికి అత్యంత సన్నిహితుడు వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఆయన సతీమణి, ఐనవోలు ఎంపిపి మధుమతి కాంగ్రెస్‌లో చేరారు. శనివారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. దీంతో వర్ధన్నపేట నియోజకరవర్గంలోనే కాక ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్‌కు గట్టి షాక్ తగిలింది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉద్యమ పార్టీకి వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. మొన్నటి వరకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని కార్పొరేటర్లు వరుసగా కాంగ్రెస్‌లో చేరిన విషయం విధితమే. తాజాగా వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఆయన సతీమణి ఐనవోలు ఎంపిపి మధుమతి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం ఈ దంపతులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కలుసుకొని కాంగ్రెస్‌లో చేరగా, అనంతరం 'వేం' వారిని సీఎం రేవంత్‌రెడ్డి వద్దకు తీసుకువెళ్లారు. ఈ పరిణామం కేవలం వర్ధన్నపేట నియోజకవర్గానికే కాకుండా మొత్తం ఉమ్మడి వరంగల్ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. శాసనసభ ఎన్నికల్లో ఓటమి అనంతరం బిఆర్ఎస్ నుండి పెద్దఎత్తున కాంగ్రెస్‌లోకి వలసలు ప్రారంభమయ్యాయి. 'మార్నేని' దంపతులు కాంగ్రెస్‌లో చేరాక హైదరాబాద్‌లోని గాంధీభవన్‌కు చేరుకున్నారు. 'మార్నేని' దంపతుల చేరిక సందర్భంగా గాంధీభవన్‌లో వర్ధన్నపేట, పాలకుర్తి ఎమ్మెల్యేలు కెఆర్.నాగరాజు, మామిడాల యశస్విరెడ్డి తదితరులు ఉన్నారు.

'వేం'తో సత్సంబంధాలు..

'మార్నేని'కి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో సన్నిహిత సంబంధాలున్నాయి. గతంలో టిడిపిలో పనిచేసిన క్రమంలో 'వేం'తో రవీందర్‌రావుకు మంచి సంబంధాలుండడంతో ఇప్పుడు ఆయనకు కలిసొచ్చింది. 'మార్నేని' దంపతులు కాంగ్రెస్‌లో కలవడంలో 'వేం' కీలక పాత్ర పోషించారు.

'ఎర్రబెల్లి', 'కడియం'లకు అత్యంత సన్నిహితుడు

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ డిప్యూటీ సిఎం, స్టేషన్‌ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలకు అత్యంత సన్నిహితుడైన వరంగల్ డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు తన సతీమణితో కలిసి కాంగ్రెస్‌లో చేరడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. టిడిపిలో చేరి రాజకీయ ఆరంగేట్రం చేసిన 'మార్నేని' తొలుత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు శిష్యుడు. అనంతరం 'కడియం'కు సన్నిహితుడు. 'ఎర్రబెల్లి', 'కడియం'ల మధ్య ఎలాంటి వివాదమొచ్చినా 'మార్నేని' మధ్యవర్తిత్వం చేసి సమస్యను సద్దుమణిగేలా చేసేవారు. వీరిద్దరికి సన్నిహితుడైన 'మార్నేని' దంపతులు బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడం గమనార్హం.

'అరూరి'తో వివాదం..

వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌తో వివాదాలుండడం కూడా 'మార్నేని' దంపతులు కాంగ్రెస్‌లో చేరడానికి కారణంగా చెబుతున్నారు. తొలుత 'అరూరి' బిజెపిలో చేరుతున్నారనే ప్రచారం జరిగింది. 'అరూరి' బిజెపిలో చేరితే బిఆర్ఎస్‌లోనే వుండాలని 'మార్నేని' దంపతులు భావించినట్లు సమాచారం. చివరి నిమిషంలో 'అరూరి' చేరిక నిలిచిపోయింది. ఈ క్రమంలో 'మార్నేని' దంపతులు తమ రాజకీయ భవిష్యత్తు కోసం నిర్ణయం తీసుకున్నారు.

వర్ధన్నపేటలో చక్రం తిప్పడానికేనా..?

శాసనసభ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేష్ ఓడిపోయి, కాంగ్రెస్ అభ్యర్థి కెఆర్‌నాగరాజు విజయం సాధించారు. ఈ క్రమంలో కాంగ్రెస్‌పార్టీలో నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనంతరం బలమైన నాయకులు లేరు. దీంతో ఈ సమయంలో కాంగ్రెస్‌లో చేరితే వర్ధన్నపేట నియోజకవర్గంలో బలమైన నేతగా తన పలుకుబడిని సుస్థిరం చేసుకోవచ్చనే భావనలోనూ 'మార్నేని' దంపతులున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే బిఆర్ఎస్‌ను వీడాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది.

'మార్నేని' సన్నిహితుల రూటు ఎటో..?

బిఆర్ఎస్‌లో వరంగల్ డిసిసిబి అధ్యక్షులు మార్నేని రవీందర్‌రావుకు 'కుడా' మాజీ చైర్మన్ యాదవరెడ్డి, రైతు రుణ కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి అత్యంత సన్నిహితులు. వీరు నలుగురి మధ్య మంచి సమన్వయం ఉంది.

తాజాగా 'మార్నేని' దంపతులు బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడంతో వీరి మిత్రులకు మింగుడుపడని పరిస్థితి నెలకొంది. వీరు కూడా 'మార్నేని' బాటలో సాగుతారేమోనన్న సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధే ధ్యేయం : మంత్రి సురేఖ



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా అహర హం శ్రమిస్తున్నామని అటవీ, పర్యా వరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. 100రోజుల పాలన కూడా పూర్తి కాకముందే వరంగల్ జిల్లాకు ఇప్పటికే రూ.200 కోట్లతో ఖిలా వరంగల్ మండలం రంగశాయిపేటలో 20ఎకరాల్లో టెక్నికల్ సెంటర్ మంజూరు లోనూ, యావత్ తెలంగాణాలోనే ఏకైక డీఅడిక్షన్ సెంటర్ వరంగల్ జిల్లా ఎంజీఎంలో నెలకొల్పడం, తాజాగా రూ.280.85 కోట్లతో పలు పనులకు సంబంధించిన శంకుస్థాపనలు, ప్రారం భోత్సవ కార్యక్రమాలు ఆదివారం చేపట్టనున్నట్లు తెలిపారు. శంకుస్థాపనలు జరగనున్న కార్యక్రమాల నిధులు వివరాలు ఖాజీపేట, క్యుసి ఆఫీస్ (జీడ బ్ల్యుఎంసీ, వడ్డేపల్లి, వెంకట్రామా, నాయుడు పెట్రోల్ పంప్, టిటీడీ జంక్షన్ల వద్ద అభివద్ధి, సుందరీకరణ పనులు రూ. 2 కోట్లు, బాలసముద్రం చిల్డ్రన్ పార్కు అభివద్ధి రూ.2 కోట్లు,ఎంజిఎం పీడియాట్రిక్ బ్లాక్‌లో పిల్లలకు ఆటపరికరాల ఏర్పాటు రూ.0.15 కోట్లు,ఎస్ ఎస్ఎం క్లబ్, సికెఎం డివైడర్, బాలాజీ నగర్ జంక్షన్ల పరిధి లోని పలు జంక్షన్ల అభివద్ధి, సుందరీకరణ పనులు రూ.2 కోట్లు,గోవిందరాజుల గుట్ట వద్ద ఎలివేటెడ్ లెవెల్ సర్ఫేస్ రిజర్వాయర్ (ఈఎల్ఎస్ఆర్) నిర్మాణం రూ.3.50కోట్లు, బల్దియా పరిధిలో వరదనీటి నివారణకు సమగ్రరక్షణ చర్యలు రూ. 250 కోట్లు, వరంగల్ తూర్పు నియోజకవర్గం శివ నగర్ లోని 34వ డివిజన్ లోని మెట్ల బావి పరిర క్షణకు చర్యలు రూ. 0.50 కోట్లు,2023-24 స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్(ఎస్ డీ ఎఫ్) నిధుల కింద వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అభివద్ధి కార్యక్రమాలు, అవెన్యూ ప్లాంటేషన్ రూ.10 కోట్లు, నర్సంపేట, ఖమ్మం రోడ్డులో భారీ ముఖద్వార నిర్మాణానికి సంబంధించిన మిగిలిన పనుల పూర్తి రూ.3.65 కోట్లు, కరీంనగర్, ములుగురోడ్డులో భారీ ముఖద్వారం నిర్మాణం రూ. 2.95 కోట్లు, పుప్పాలగుట్టలో 1500కిలోలీటర్ల ఎలివేటెడ్ లెవెల్ సర్ఫేస్ రిజర్వాయర్ (ఈఎల్ఎస్ఆర్) నిర్మాణం రూ.3.90 కోట్లు,ఫాతిమా నగర్ జంక్షన్ అభి వద్ధి రూ 0.20 కోట్లు,ఇవే కాకుండా రూ.158 కోట్లతో భద్రకాళి చెరువు పరిధిలో వరద నివారణ చర్యల (బొందిగడ్డ) కు ఉద్దేశించిన పను లకు సంబంధించిన ఫైలు తుది అనుమతుల కోసం ముఖ్యమంత్రి వద్ద ఉన్నది. అనుమతులు లభించిన వెంటనే సత్వరం పనులను చేపట్టుం దుకు ప్రభుత్వం కార్యాచరణను అమలుచేయనున్నది. మొత్తంగా రూ.438 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధిపనులతో వరంగల్ జిల్లారూపురేఖలు మరింత ఆకర్షణీయంగా మారనున్నాయని మంత్రి అన్నారు.

మహిళలపై అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడాలి



- సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి

నవతెలంగాణ-నర్సంపేట

మహిళలపై అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడాలని సీఐటీయు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి అన్నారు. పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి ముఖ్య అతిథిగా మాట్లాడారు. పని గంటల తగ్గింపుకోసం సమానత్వం, పనిప్రదేశంలో సౌకర్యాల కల్పన కోసం పురుషులతో సమానంగా వేతనంకై 1857 మార్చి 8న అమెరికాలోని న్యూయార్క్ నగరంలో వేలాదిమంది యువతులు, మహిళలు వీరోచితంగా పోరాడారన్నారు. వీరనారీమణుల బలిదానంతో ప్రపంచవ్యాప్తంగా మహిళలు అనేక హక్కులు సాధించుకున్నారని తెలిపారు. ఆ స్ఫూర్తితోనే నేటికీ తమపై దాడులు, హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా ఐక్యంగా సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఆకలి కడుపులతో చావడం కన్నాపోరాడుతూ చావ డం మేలు అంటూ తెగువ ప్రదర్శించిన వీరనారీమణులు చిరస్మణీయంగా మిగిలిపోతారని కొనియాడారు. భవిష్యత్తు పోరాటాలకు స్త్రీ జాతిని సమాయత్తం చేసింది మార్చి8 అన్నారు. ఆ పోరాట ఫలితంగానే దేశంలో బా ల్య వివాహాల నిషేధచట్టం, ప్రత్యేక వివాహ చట్టం, వరకట్నం నిషేధ చట్టం, సమాన పనికి సమాన వేతనం చట్టం, కుటుంబ కోర్టు చట్టం, మహిళలను అసభ్యంగా చిత్రించటాన్ని నిరోధించే చట్టం, ఆస్తిహక్కులో సమానహక్కు చట్టం, భ్రూణహత్యల నిరోధక చట్టం, ర్యాగింగ్ నిరోధక చట్టం, గృహహింస నిరోధకచట్టం, నిర్భయచట్టం లాంటి అనేక చట్టాలు వచ్చాయని తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా మహిళలు అనేక రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. భారతదేశంలో వినిమయ సంస్కృతి పెరిగిన తర్వాత నూతన ఆర్థిక విధానాల ఫలితంగా మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిర్భయలాంటి చట్టాలున్నా మహిళలపై దాడులు మాత్రం ఆగడం లేదన్నారు. స్త్రీలపై దా డులపట్ల పాలకులు ఎందుకు అరికట్టలేక పోతున్నారని ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ పాలనలో 2023లో 4.45 లక్షల కేసులు నమోదైయ్యాయని తెలిపారు. అత్యధికంగా బీజేపీ పాలిత రాష్ట్రాలలో మహిళలపై దాడులు హత్యలు, అత్యాచారాలు కొనసాగడం ఇందుకు నిదర్శనమని దుయ్యబట్టారు.

ఇప్పటికైనా దాడులకు వ్యతిరేకంగా స్త్రీ సమానత్వం కోసం చట్టాల అమలు చేయాలని డిమాండ్‌పై అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు వజ్జంతి విజయ, బిట్ల స్వప్న, ఉదయగిరి నాగమణి, బి.లక్ష్మి, యాక లక్ష్మి, సీఐటీయూ జిల్లానాయకులు, హన్మకొండ శ్రీధర్, కందికొండ రాజు, డీవైఎఫ్ఐ నాయకులు కలకోట అనిల్, విలియంకేరి, తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ నెలాఖరు వరకు ట్రయల్‌రన్ ప్రారంభించాలి : రేవూరి



నవతెలంగాణ-గీసుగొండ

అధికారులు పనుల వేగం పెంచి ఏప్రిల్ నెలాఖరుకల్లా ఎత్తిపోతల పథకం నీరు ప్రజలకు అందుబాటులోకి రావాలని ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నీటి పారుదలశాఖ అధికారులను హెచ్చరించారు. మండలంలోని ఎస్సారెస్పీ డీబీఎం 38, 40 కెనాల్ పై ఏర్పాటు చేస్తున్న లిఫ్టు ఇరిగేషన్ ఎత్తిపోతల పథకం పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్య ధోరణితో ఎత్తిపోతల పథకం పనుల్లో అలసత్వం వహించి రైతులకు ఎలాంటి లాభం అందకుండా చేసిందని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా డిఈ రామకృష్ణను పనులపై వివరణ కోరగా మొత్తం 14 వేల ఎకరాలకు నీరు అందించే విధంగా రూ.139 కోట్ల అంచనా వ్యయంతో ఎత్తిపోతల పథకం ఏర్పాటు ప్రక్రియ మొదలైందని తెలిపారు.12 కిలోమీటర్ల విస్తీర్ణంలో కెనాల్ ఏర్పాటు మొదలు అవ్వగా 11.75 కిలోమీటర్ల మేర పూర్తయిందని ఇంకా 0.75 కిలోమీటర్లు పూర్తి కావాల్సి ఉందన్నారు. అదేవిధంగా 310 మీటర్ల పొడవు పైపులైన్ వుంటుందని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం ప్రధానకెనాల్ భూసేకరణకి రూ.38 కోట్లు ఖర్చయినట్లు, మిగతా ఉప కాలువలకు భూసేకరణ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన తెలిపారు. మొత్తం 3 మోటర్లు రోజుకు 22 గంటలు నడుస్తే 1.2 మెగావాట్ల కరెంట్ వాడాల్సి వస్తుందని మూడు నెలలకు రూ.1.52 కోట్లు ఖర్చు వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ బీమగాని సౌజన్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు చాడ కొమురారెడ్డి, ఏఈ కిరణ్మయి, ఏడి భుక్షపతి, కరెంట్ ఏఈ సంపత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, కాంగ్రెస్ మండల నాయకులు కూసం రమేష్, రాజేశ్వరరావు, రాజు, ప్రకాష్‌లు పాల్గొన్నారు.

ఛలోఢిల్లీని జయప్రదం చేయండి

నవతెలంగాణ-పర్వతగిరి

కేంద్రంలో మోదీ ప్రభుత్వం తెచ్చిన మూడు నల్లచట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ రైతు ఉద్యమంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈనెల 14న రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు, రైతులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత కిసాన్ సంయుక్త సభ వరంగల్ జిల్లా కన్వీనర్ వల్లందాస్ కుమార్ పిలుపు నిచ్చారు. రైతాంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని 540 రైతు సంఘాలతో కూడిన సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సురేందర్, శేషు, కానుగుర్తి ఉపేందర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన గుండాల స్వామి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందారు. అదే గ్రామానికి చెందిన నల్లాల సరోజన కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఎంజీఎం హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం బాల కిషోర్ రెడ్డి ఈ రెండు కుటుంబాలకి కాంగ్రెస్ మండల నాయకులు అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబాలకు అందజేశారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలాఅండగా ఉంటానని అధైర్య పడవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమ్ము శ్రీకాంత్, కందికొండ రాజు, మాదాసి రాంబాబు, కొమురయ్య, మహేందర్, రాజమౌళి పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించాలని సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ పద్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల ను శనివారం సంరక్ష హాస్పిటల్ లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు విద్యావంతులు కావడం వల న తమ కుటుంబంతో పాటు సమాజం బాగుపడుతుందన్నారు. ఈ సందర్భం గా హాస్పిటల్ యజమాన్యం మహిళా వైద్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైద్యులు కస్తూరి ప్రమీల, మాధవి, మేఘన, శ్రావ్యరెడ్డి, ప్రసన్న, సరిత, విద్య మౌనిక, జ్యోతి, తేజ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-శాయంపేట

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి బీజేపీ నాయకులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోనికార్యకర్తల సమావేశంలో మాట్లాడుడారు. ఈ సమావేశంలో మోరే రవీందర్‌రెడ్డి, రాయరాకుల మొగిలి, చిట్టిరెడ్డి మల్లారెడ్డి, వనం దేవరాజ్, ఎర్ర రాకేష్‌రెడ్డి, సుమన్, కోమటి రాజశేఖర్, రాఘవేంద్ర శర్మ, స్రవంతి పాల్గొన్నారు.

చెరువుకొమ్ము తండాలో పూరి గుడిసెలు దగ్ధం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని చెరువు కొమ్ము తండా గ్రామంలో శనివారం తెల్లవారు జామున అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ధరావత్ ధర్మ, ధరావత్ ఇజ, ధరావత్ శ్రీనుకు చెందిన పూరి గుడిసెలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఘటనా స్థలిని తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీఓ శంకర్, ఎస్సై జి.వెంకన్న లు సందర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఓదార్చారు. తక్షణ సాయం కింద నిత్యావసర సరుకులు అందజేస్తామని, ప్రభుత్వ పరంగా ఆర్థికసాయం అందించేందుకు కృషిచేస్తామని తహసీల్దార్ తెలి పారు. వీరివెంట ఆర్ఐ భారతి, పంచాయతీకార్యదర్శి రమాదేవి తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

చెరువు కొమ్ము తండాలో అగ్ని ప్రమాద బాధితులను కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ బాధితులను పరామర్శించి ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు దష్టికి తీసుకువెళ్లి బాధితులకు తగిన సహాయం చేస్తామన్నారు. అనంతరం బాధితులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బావుసింగ్, మోహన్‌నాయక్, జూలపల్లి గంగాధర్ రావు, కుసం రామచందర్, సునీల్‌రావు, దొనికి కొమురయ్య, సురేందర్‌రావు, పోకల శంకర్, కనకరాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత శిక్షణ ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-వరంగల్

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ ద్వారా 5మాసాలపాటు వివిధ ఉద్యోగాల నిర్వహించే పోటీ పరీక్షలకు హనుమకొండలో గల షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి హనుమకొండ సుబేదారి ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో ఆదివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వ హిస్తున్నామని ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి జిల్లా సంచాలకులు డాక్టర్ కె.జగన్‌మోహన్ పేర్కొన్నారు. హాల్ టికెట్స్‌పై ఫోటో సరి గా ముద్రితం కాకుంటే ఫోటో అతికించి గెజిటెడ్ అధి కారితో సంతకం చేసుకుని, అభ్యర్థులు పరీక్ష సమయంలో బ్లాక్ పెన్ మాత్రమే వాడాలని పరీక్ష కేంద్రానికి హాల్ టికెట్స్, ఆధార్ కార్డ్ తీసుకొని గంట ముందే హాజరు కావాలని తెలిపారు.

నాయకుడికి సన్మానం

నవతెలంగాణ-ఐనవోలు

కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధిగా నియమితులైన నిమ్మాని శేఖర్ రావును ఐనవోలు మండల అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో రావుల రవికుమార్ ఐనవోలు మండల బీసీ సెల్ అధ్యక్షులు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారినేని వెంకటేశ్వర్ రావు, గ్యాదరి భాస్కర్, దయాకర్ పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షులుగా రాజు

నవతెలంగాణ-ఆత్మకూరు

బీజేపీ ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షులుగా మండలంలోని నీరుకుళ్ల గ్రామానికి చెందిన బలవంతుల రాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాజు మాట్లా డుతూ పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలుపుతూ నా ఎన్నికకు సహకరించిన బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, డాక్టర్ పెసరు విజేందర్ రెడ్డి, డాక్టర్ కాళీ ప్రసాద్ రావు, ముత్యాల శ్రీనివాస్ గౌడ్‌లకు కతజ్ఞతలు తెలిపారు.

2

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హనుమకొండ

ఆదివారం | మార్చి 10, 2024 | www.navatelangana.com

రాజరాజేశ్వర ఆలయాన్ని సందర్శించిన వరంగల్ సీపీ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాకలో కాకతీయ కాలంలో నిర్మించిన శ్రీ రాజరాజేశ్వర ఆలయాన్ని మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా దంపతులు సందర్శించారు. ఆలయ అర్చకులు తాటిపాముల అనుదీప్ శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికి రుద్రాభిషేకం, లింగోద్భావ పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టతను వివరించారు. స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించారు. ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ యజమాన్యం, తమిళనాడు ప్రభుత్వం నిర్వహించిన ఆస్ట్రాలజీ స్పిరిచువల్లీ రీసెర్చ్ లో ఆలయ అర్చకులు తాటిపాముల అనుదీప్ శర్మ డాక్టరేట్ పట్టా అందుకున్నారని తెలుసుకొని సిపి అంబర్ కిషోర్ ఝా శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అగ్నిగుండాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, సిఐ పి.రంజిత్‌రావు, ఎస్సై దేవేందర్, అమ్మ అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఫాతిమా మాత ఉత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సుబేదారి



ప్రతి సంవత్సరం నిర్వహించే ఫాతిమా మాత ఉత్సవాలను 2024 సంవత్సరానికి ఘనంగా నిర్వహించడం జరుగుతుందని వరంగల్ పీఠాధిపతి బిషప్ ఉడుముల బాల అన్నారు. ఫాతిమా కేథడ్రాల్ చర్చ్ కమిటీ ఆధ్వర్యంలో కాజీపేట మీడియా పాయింట్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో బిషప్ ఉడుముల బాల హాజరై ఉత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 71 ఏళ్లుగా ఫాతిమామాత ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని 2024 సంవత్సరానికి గాను 11, 12,13 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు 12 జిల్లాల నుండి లక్షలాదిమంది తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొంటారని, ఉత్సవాలలో భాగంగా మార్చి 3 నుండి నవ దిన ప్రార్థన ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే మొదటి రోజు 25,50 సంవత్సరాల వివాహ జీవితాన్ని పూర్తి చేసుకున్న దంపతులకు సన్మాన కార్యక్రమం, 12న ఫాతిమా మాత స్వరూపాన్ని ప్రత్యేక రథంపై ఫాతిమా పురవీధుల్లో ఊరేగించడం జరుగుతుందని, సాయంత్రం వేళలో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు, ప్రత్యేకంగా ఈ సంవత్సరం క్రీడా పోటీలు ఏర్పాటు చేస్తున్నామని ప్రత్యేక ప్రార్థనలకు ముఖ్యఅతిథిగా హైదరాబాద్ అగ్ర పీఠాధిపతులు మహా శ్రేష్ఠులు కార్డినల్ పూల ఆంథోని హాజరుకానున్నట్లు తెలిపారు. 13 సాయంత్రం ఫాతిమా మాత జెండాను దింపడంతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు.

ప్రజలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి విచారణ గురువు కాసు మర్రెడ్డి, బిషప్ సెక్రెటరీ అను కిరణ్, చర్చ్ అధ్యక్షులు దయాసాగర్, ఫాదర్ జెరోం, ఫాదర్ సురేందర్, ఫాదర్ కరుణాకర్, సభ్యులు రాజమోహన్‌రావు, మత్స్ రెడ్డి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

50 రోజులైనా అందని ఉపాధి కూలీల వేతనాలు

- కూటి కోసం కూలీల కోటి కష్టాలు
- పొద్దుపొడిచేలోపే పనులు పూర్తి చేస్తున్న కూలీలు



నవతెలంగాణ-శాయంపేట

సొంత గ్రామాల్లో కూలీలకు ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేసిన గ్రామీణ ఉపాధిహామీ పథకం కూలీల వేతనాల చెల్లింపుల్లో జాప్యంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువులు కొనాలన్నా సామాన్య ప్రజానీకానికి ఆర్థిక భారంగా మారింది. కూలీల జీవనం కష్టతరం అవుతుంది. ఉపాధి కూలీలు జీవన ప్రమాణాన్ని పెంచుకోవడానికి, కూటికోసం వేసులుబాటు కల్పించుకొని తెల్లవారుజామున ఉపాధి పనులు చేస్తూ, పొద్దంతా వ్యవసాయ పనులకు వెళ్తున్నారు. మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీలలో 8442 జాబ్ కార్డులు ఉండగా, ప్రతిరోజు1200 మంది కూలీలు ఉపాధి పనులు చేస్తున్నా రు. వ్యవసాయ పనుల సీజన్ ముగియ డంతో ఏప్రిల్, మేనెలలో ఎక్కువమంది ఉపాధి కూలీలు ఉపాధి పనులకు వస్తుంటారు. పెరిగిన నిత్యావస ర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతుండడంతో కూలీలు ఆర్థిక స్థోమతలేక వెసులుబాటు కల్పించుకొని ప్రతిరోజు తెల్లవారుజా మున 4గంటల నుండి 8 గంటలలోపు ఉపాధి పనులను పూర్తి చేస్తున్నారు. శాయంపేట గ్రామంలోని నల్లకుంట చెరువు శిఖంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించగా 120 మంది కూలీ లు చెరువులో పూడికతీత పనుల ప్రదేశాన్ని శనివారం 'నవతెలంగాణ' సందర్శించింది. వేసవికాలం ఎండ ప్రభావంతో తెల్లవారుజామున సోలార్‌లైట్లు, సెల్ లైట్ల సహాయంతో పూడికతీత పనులు చేస్తున్నట్లు కూలీలు తెలిపారు. పని పూర్తికాగానే ఇంటికి వెళ్లి మరలా వ్యవసాయ పనులకు వెళ్తున్నట్లు మహిళ కూలీలు తెలిపారు. ఉపాధి పనులు చేసినప్పటికీ గత 50 రోజుల నుండి కూలీ డబ్బులు చెల్లించలేదని, కుటుంబం గడవడానికి తెల్లవారుజామున చీకట్లో సెల్‌లైట్, సోలార్ లైట్ల వెలుతురులో క్రిమి కీటకాలకు, విష జంతువులకు భయపడకుండా పూడికతీత పనులు చేస్తూనే, మరో పక్క ఉదయం 8 గంటలకు మరల వ్యవసాయ పనులు మిర్చి ఏరడం, మొక్కజొన్న విరవడం లాంటి పనులు చేస్తూ వచ్చిన కూలి డబ్బులతో జీవనం సాగిస్తున్నామని కూలీలు చెబుతున్నారు. ఇదే విషయమై ఉపాధి సిబ్బందిని అడగగా ఏప్రిల్, మే నెలలో ఉపాధి కూలీలు ఉపాధి పనులకు ఎక్కువగా వస్తారని, తెల్లవారుజామున చేస్తుండడంతో ఎక్కువ సంఖ్యలో కూలీలు వచ్చి పనులు చేస్తున్నారని, కూలీలే లైట్లు తీసుకొని వస్తున్నారని తెలిపారు.

పూట గడవడానికే కూలి పని : మోరే మల్లక్క, శాయంపేట



పూట గడవడానికి ఉపాధి కూలీ, వ్యవసాయ కూలి పనిచేస్తున్నా. నా భర్త సాంబయ్య గోడకూలిన ప్రమాదంలో గత కొంతకాలం క్రితం మరణించాడు. నాకున్న ఇద్దరు కుమారులు, కుమార్తె పెళ్లిల్లు కావడంతో వేరే కాపురాలు చేసుకుంటున్నారు. పూట గడవడం కోసమే తోటి వారితో కలిసి ఉపాధిపనులు చేస్తున్నా. నా భర్త చనిపోయిన ప్రభుత్వం నుండి ఎలాంటి పరిహారం అందలేదు. నాకు పింఛన్ రావడం లేదు. కూటికోసం కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నా.

కూలీ డబ్బులు వెంటనే చెల్లించాలి : ఉప్పునూతుల అశోక్, శాయంపేట



శాయంపేట శివారులోని నల్లకుంట చెరువులో పూడికతీత పనులు చేస్తున్నాం. పనులు చేసి 6 వారాలు గడిచినా ఇప్పటివరకు ఉపాధి డబ్బులు చెల్లించలేదు. తెల్లవారుజామున ఉపాధి పని చేస్తూ పొద్దస్తమానం వడ్రంగి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా. నిరుపేద అయిన నాకు బీసీకార్పొరేషన్ రుణం ఇవ్వలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే నిరుపేదలకు బీసీ కార్పొరేషన్ రుణాలు అందించాలి. ఉపాధి డబ్బులను వెంటనే చెల్లించాలి.

ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నాం : కీర్తి అనిత, ఈజీఎస్ ఏపీవో



ఉపాధి కూలీలు చేసిన పనుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేస్తున్నాం. జనవరి 21 వరకు కూలీల డబ్బులు చెల్లింపులు అయ్యాయి. డబ్బులు విడుదల కాగానే కూలీల ఖాతాలో డబ్బులు జమ అవుతాయి. తమ వద్ద ఎలాంటి పెండింగ్ లేదు. కొలతలు తీసిన వెంటనే ఎంబీ రికార్డు చేసి ఆన్‌లైన్‌లో పేమెంట్ చేస్తున్నాం. ఎప్పటికప్పుడు గ్రామాల్లోని క్షేత్రసహాయకులకు సమాచారం అందిస్తున్నాం.

దమ్ముంటే మీ పదవులకు రాజీనామా చేయాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ-ఐనవోలు



తల్లిలాంటి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మ ధుమతి మీ పదవులకు రాజీనామా చేయాలని జెడ్పీ వైస్ చై ర్మన్ గజ్జెల శ్రీరాములు, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు ఉస్మాన్ అలీ, సొసైటీ చైర్మన్ వనంరెడ్డి, కార్పోరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావులు డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్‌లో అనేక పదవులు అనుభవించి కన్నతల్లిలాంటి బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న మీరు దమ్ముంటే మీ పదవులకు రాజీనామా చేయాలని అన్నారు. మీ పదవులు బిఆర్ఎస్ మీకు పెట్టినబిక్ష అని మీరు టీడీపీలో ఉన్నపుడు మీరు రాజకీయ నిరుద్యోగిగా ఉండి మీ అస్తిత్వాన్ని కోల్పోయే పరిస్థితిలో బీఆర్ఎస్ పార్టీ, ఎమ్మెల్యే అరూరి రమేష్ మిమ్మల్ని డీసీసీబీ చైర్మన్‌గా, మీ సతీమణి ని ఎంపిపిగా చేశారన్నారు. ఈ సమావేశంలో వైస్‌ఎంపిపి మోహన్, సొసైటీ వైస్ చైర్మన్ బాబు, జైపాల్‌యాదవ్, లక్ష్మణ్‌గౌడ్, ఆత్మడైరెక్టర్లు రాజు, కట్కూరిరాజు, గుంశావలి,కోమలత, కుమార్, మాజీ సర్పంచ్ కుమార్, మమిండ్ల సంపత్, శ్రవణ్, సంపత్, శేఖర్, ప్రభాకర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

నయీంనగర్ పెద్దమోరిని సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హన్మకొండ నయీంనగర్‌లోఉన్న పెద్దమోరిని ఎమ్మె ల్యే నాయిని రాజేందర్ రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా నాయిని నాలా పనులను పరిశీలించి నాలా విస్తీర్ణం సైడ్‌వాల్స్ పెద్దమోరి బ్రిడ్జ్ విస్తీర్ణం పైపులైన్ ఏర్పాటు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నో ఏళ్లుగా వర్షాకాలంలో నయీంనగర్ ప్రాంత ప్రజలు వరదలతో ముంపుకు గురై తీవ్ర ఇబ్బందులు, నష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు. మరోసారి వర్షాకాలంలో ఎలాంటి నీటి ఇబ్బందులు ఉండకూడదు అని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈలు, ఏఈలు పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్‌రావు, నల్ల సత్యనారాయణ, పల్లె రాహుల్‌రెడ్డి, మొహమ్మద్ ముస్తాక్ నేహల్, కొండుక ప్రదీప్ కుమార్, తడక సుమన్, బాలునాయక్, నిఖిల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

మౌలానా వర్సిటీకి జాతీయ ఉత్తమ స్టడీ సెంటర్

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఉన్న మౌలానా అజాద్ ఉర్దూ యూనివర్సిటీ డిస్టెన్స్ స్టడీ సెంటర్‌కు జాతీయస్థాయిలో ఉత్తమ స్టడీ సెంటర్ గా గుర్తింపు పొందిందని ఈ మేరకు మౌలానా ఉర్దూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సర్టిఫికెట్ ఇచ్చినట్లు ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.జ్యోతి తెలిపారు. జాతీయస్థాయిలో వరంగల్ ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల స్టడీసెంటర్‌కు ఉత్తమ స్టడీసెంటర్ అవార్డు రావడం హర్షణీయమన్నారు. ఆర్ట్స్ కళాశాల స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్ట ర్ పరహఫాతిమాను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి అభినందించారు. ఈ కార్య క్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్, స్టడీ సెంటర్ అధ్యాపకుడు హలీం కురిషి ,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మార్నేని దంపతులు

నవతెలంగాణ-ఐనవోలు

బీఆర్ఎస్ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు, డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు తన సతీమణి ఐనవోలు ఎంపీపీ మార్నేని మధుమ తితో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. శనివారం రాష్ట్ర రాజధాని హైదరాబా ద్‌లో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి మార్నేని రవీందర్‌రావు దం పతులకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. రవీందర్‌రావు చేరికతో వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్‌కి మరింత బలం పెరగనుందని రాజకీయ విశ్లేషకులు మేధావులు చర్చించుకుంటున్నారు. కారణం ఏదైనా మంచి నిర్ణయం తీసుకున్నారని కార్యకర్తలు ప్రజల్లో చర్చ సాగుతుంది.

రైలు ఢీకొని గొర్ల యజమాని, 150 గొర్రెలు మృతి

మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : జీఎంపీఎస్

నవతెలంగాణ-హనుమకొండ



హనుమకొండ జిల్లా న్యూ శాయంపేట రైల్వే గేట్ వద్ద శని వారం రాత్రి జరిగిన రైలు ప్రమాదంలో గొర్రెల యజమాని చల్ల పోషాలుతో పాటు 150 గొర్రెలు చనిపోయాయి. ఈ ఘటనలో చనిపోయిన దోషాలు కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య డిమాండ్ చేశారు. సంఘటన జరిగిన ప్రాంతాన్ని శనివారం రాత్రి ఆయన స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజుతో కలిసి పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ శనివారం రైల్వే ట్రాక్ మరమ్మతులు జరుగుతున్నాయని అయినా రైల్వే అధికారుల నిర్లక్ష్యం వల్ల గొర్రెల పెంపకం దారుడు పోషాలతో పాటు 150 గొర్లు రైల్వే ట్రాక్ పైకి రాగానే శాతవాహన ఎక్స్‌ప్రెస్ వచ్చిందని దాన్ని ఢీకొని 150 గొర్లతోపాటు నిరుపేద కుటుంబానికి చెందిన పోశాలు కూడా ప్రమాదవశాత్తు మృతి చెందడం బాధాకరమన్నారు. ఇతనికి ముగ్గురు పిల్లలు ఉన్నారని అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అలాగే చనిపోయిన పోషాలుకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని లింగయ్య ప్రభుత్వాన్ని కోరారు ఇతని కుటుంబం తరతరాల నుండి గొర్రెల పెంపకం ఉత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని గొర్లు అలాగే పోశాలు చనిపోవడంతో అతని కుటుంబం రోడ్డుపై పడిందని ఇతని కుటుంబాన్ని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

యూత్ కాంగ్రెస్ 'శక్తి సూపర్ షి' వాల్‌పోస్టర్ విడుదల



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ఆలోచన విధానంతో ప్రారంభమైన యువజన కాంగ్రెస్ మహిళా విభాగం శక్తి సూపర్ షి పోస్టర్‌ను శనివారం పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శక్తి సూపర్ షి జిల్లా కో-ఆర్డినేటర్ గోవింద్ శ్వేతతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంభన అవలంభించి ఆర్థిక అభివద్ధి సాధించినప్పుడే సమాజంలో గౌరవంతోపాటు తనకు టుంబం కూడా అభివృద్ధి చెందుతుందన్నా రు. సమాజంలో ఇప్పటికీ మహిళలకు కొన్నిచోట్ల గౌరవం దక్కడంలేదని అందుకే మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే మహిళలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఉంటుందన్నారు.

మహిళలకు ఎలాంటి ఆపద వచ్చినా కాంగ్రెస్ తరుపున మహిళా శక్తి సూపర్ షి వారు అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు తోట పవన్ తదితరులు ఉన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

మండల కేంద్రంలోని స్పెక్ట్రా హైస్కూల్లో శనివారం పదవతరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా స్పెక్ట్రా హై స్కూల్ డైరెక్టర్లు జ్ఞానేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, సత్యనారా యణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలుసాధించాలని ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సన్నదం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సతీష్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సీపీఎం నుండి వేల్పుల సారంగపాణి బహిష్కరణ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

సీపీఎం పార్టీ హనుమకొండ సౌత్ ఏరియా కమిటీ సభ్యులు వేల్పుల సారంగపాణిని బహిష్కరిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి తెలిపారు. శనివారం హనుమకొండ రాంనగర్ పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో చక్రపాణి మాట్లాడుతూ పార్టీ నిర్మాణ పద్ధతులకు విరుద్ధంగా పనిచేసిన వేల్పుల సారంగపాణిని బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఇక నుండి సారంగపాణికి సీపీఎంకు ఎటువంటి సంబంధం లేదని దీనిని పార్టీ సభ్యులు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు గమనించాలని కోరారు.

విద్యార్థులు ఒత్తిడికిగురికావద్దు : ఎస్సై

నవతెలంగాణ-కమలాపూర్

పదవ తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి లోను కావద్దని ఎస్సై వీరభద్రరావు అన్నారు. శనివారం మండలంలోని విశ్వ భారతి పాఠశాలలో పదవ తరగతి వీడ్కోలు సమావేశం, అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై వీరభద్రరావు హాజరై మాట్లాడుతూ టెన్త్ విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికిలోను కావద్దని విద్యార్థులకు సూచించారు. ఎంఈఓ రాంకిషన్‌రాజ్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళల పట్ల వివక్షత విడాలని ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ భారతి హై స్కూల్ కరస్పాండెంట్ మధు, ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయులు హరికష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

13న జీపీ షాపింగ్ కంప్లెక్స్, తైబజార్ వేలంపాట

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామపంచాయతీ పరిధిలోని బస్టాండ్ సెంటర్ లో గ్రామ పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్‌లోని 7 షెటర్లు, కూరగాయల మార్కెట్ తై బజార్ కు ఈ నెల 13 న వేలం పాట నిర్వహించనున్నట్లు గ్రామ ప్రత్యేక అధికారి, తహసిల్దార్, సుభాషిని, ఎంపివో రంజిత్ కుమార్ శనివారం తెలిపారు. 2024-25కుగాను షాపింగ్ కాంప్లెక్స్, కూరగాయల మార్కెట్ సంత వేలం పాటను ఉదయం 9 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు నిర్వహించబడునని, ఇట్టి వేలం పాటలో పాల్గొనేవారు షాపింగ్ కాంప్లెక్స్ డిపాజిట్ రూ.10వేలు రూపాయలు, తై బజార్ డిపాజిట్ రూ.30 వేలు ఈ నెల 12 సాయంత్రం 5 గంటల లోపు చెల్లించిన వారు మాత్రమే 13 న నిర్వహించే వేలం పాటలో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. వేలం పాటలో టెండర్ దక్కించుకున్న వారు అదే రోజు 50శాతం డబ్బులు గ్రామపంచాయతీకి చెల్లించాలని వివరించారు.

13న జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ నెల13న వరంగల్ ములుగు రోడ్‌లోని ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్ వద్ద ఉన్న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనఅధికారి ఎం.మల్లయ్య తెలిపారు. హైదరాబాద్ యాక్సిస్ బ్యాంక్ లో 50 బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాల ఎంపికకు జాబ్‌మేళా నిర్వహించబడును. డిగ్రీ చదివిన 18 నుండి 28 ఏళ్ల యువతీ, యువకులు అర్హులన్నారు. సంవత్సరానికి రూ.2.24 లక్షల వేతనం అందించబడునని తెలిపారు. అర్హత ఆసక్తి గల యువతి యువకులు విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో 13న ఉదయం 11లకు జరుగు జాబ్‌మేళాకు హాజరు కావాలని మరిన్ని వివరాలకు 9848895937 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే రేవూరి



నవతెలంగాణ-పరకాల

రైతు సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు పండించిన పంటలకు నీటి ఎద్దడి లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి రైతుల అభివృద్ధికి పాటుపడతామని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు వలన నీరుఅంతా వృథాఅయ్యే సముద్రంలో కలిసిందని తద్వారా నీటి సమస్య వచ్చే ప్రమాదం ఉందని ముందే భావించి నీటి ఎద్దడి నివారణకు అధికారులు ప్రత్యేక చొరువ చూపాలన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగడంతో రైతులకు, సామాన్య ప్రజానీకానికి తీరని అన్యాయం గత ప్రభుత్వం చేసిందని మండిపడ్డారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా తీర్చిదిద్దిన దరిద్రపాలన టిఆర్ఎస్ కుటుంబాన్ని మండిపడ్డారు. రైతులకు లో వోల్టేజ్ సమస్య రాకుండా ముందస్తుగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఐదేళ్ల కాలంలో అప్పులను తీరుస్తూ అభివద్ధి సంక్షేమం వైపు ప్రజలను ముందుకు తీసుకోవాల్సిన బాధ్యత పార్టీపై ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర అభివృద్ధిపై ముందు చూపుతో ఒక విజన్ ఉన్న మహానేతగా ముందుకు దూసుకెళ్తున్నాడని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిచేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. పరకాల చలివాగు, దామర చెరువు మినీట్యాంక్ బండ్ అభివృద్ధి పనులపై సమీక్ష ఇస్తానని పట్టణంలోని దామరచెరువు లోతట్టు ప్రాంతాల సమస్యల పరిష్కారానికి, ఆంధ్రబ్యాంక్, పోచమ్మ గుడి, డ్రైనేజీ వ్యవస్థపై పూన సమీక్షించి అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటానని అన్నారు .



ఆత్మకూరు మండలం గూడెప్పాడు నుండి పరకాల అంబేద్కర్ మీదుగా భూపాలపల్లి వరకు 4 లైన్ల రోడ్డు పనులకు టెండర్ వచ్చిందని త్వరలోనే పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు .టిఆర్ఎస్‌ను పార్టీ నమ్ముకుంటే ప్రజలు నట్టేట ముసుగుతారని నమ్ముకున్న నాయకులనే మోస పోయారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రేవూరి ఆధ్వర్యంలో భారీ చేరికలు

బీఆర్ఎస్, బీజేపీల నాయకులు, కార్యకర్తలు పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుండి భారీస్థాయిలో శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో చేరిన వారికి పార్టీ కండువా కప్పి రేవూరి స్వాగతించారు.

ఈ కార్యక్ర మంలో నాయకులు మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, దేవేందర్‌రెడ్డి, దేవేందర్ గౌడ్, శ్రీనివాస్, సోద రామకృష్ణ, నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వృద్ధుడు ఆత్మహత్య

నవతెలంగాణ-శాయంపేట

మద్యం మత్తులో పురుగులమందు సేవించగా చికిత్స పొందుతూ వృద్ధుడు మరణించిన సంఘటన శుక్రవారంసాయంత్రం చోటు చేసుకున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన వేములపెల్లి సాంబయ్య (64)తాపీ మేస్త్రి, వ్యవసాయ పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గత కొన్ని సంవత్సరాల నుండి మద్యానికి బానిసై ప్రతిరోజు మందు తాగుతూ ఉండేవాడు. అదే క్ర మంలో శుక్రవారం మధ్యాహ్నం 12గంటలకు మద్యం సేవించి అదే మత్తులో ఇంట్లో ఉన్న పురుగుల మందు సేవించాడు. అది చూసిన ఇంటి పక్క వారు గమనించి పురుగుల మందు తాగినాడని గ్రహించి వరంగల్ ఎంజిఎం ఆస్పత్రికి తరలించారు.చికిత్స పొందుతూ అదేరోజు సాయంత్రం మరణించినాడు. సాంబయ్య కుమారుడు వేములపల్లి. వరుణ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు.

ఇంటి రిజిస్ట్రేషన్ దస్తావేజులు పోయాయని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హన్మకొండ హంటర్‌రోడ్‌లోని దీన్‌దయాల్ కాలనీలో నివాసముంటున్న ప్రైవేటు ఉద్యోగి కల్లెపు సుధాకర్ ఆటోలో రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్తున్న క్రమంలో అతని ఇంటికి సంబంధించిన రిజిస్ట్రేషన్ దస్తావేజులు పోయాయని శనివారం సుబేదారి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే కల్లెపు వెంకటయ్య కుమారుడైన సుధాకర్ తాను ఆటోలో పోగొట్టుకున్న ఇంటి రిజిస్ట్రేషన్ దస్తావేజులు ఇప్పించాలని ఎస్‌హెచ్ఓ ను కోరారు. లేనిపక్షంలో ఎఫ్ఐఆర్ నమోదు చేసి కాపీఇస్తే తాను రిజిస్ట్రేషన్ కార్యాలయంలో డూప్లికేట్ దస్తావేజులు పొందుతానని పోలీసులను కోరారు.

ఈ దస్తావేజులు ఎవరికైనా దొరికితే 9515500702కి ఫోన్ చేయగలరని కోరారు.

అక్కరాజుపల్లిలో జీరో కరెంట్ బిల్ పంపిణీ



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో ఉచిత విద్యుత్తులో భాగంగా అర్హులైన లబ్ధిదారులకువిద్యుత్ శాఖ సిబ్బందితో కలిసి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జొన్నగోని నరసింహులు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం జీరో విద్యుత్ బిల్లులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను ప్రవేశపెట్టి ఒక్కొక్క పథకాన్ని అమలు పరచడం వల్ల మాట నిలబెట్టుకున్న ప్రభుత్వంగా నిలబడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మంచినీళ్ల సురేష్, సీనియర్ నాయకులు గోరంతల వీరన్న, గాలి ఐలయ్య, కందారపు కనకచారి, బైరి నరేష్,రాజు, వెంకటస్వామి, హరిప్రసాద్, రమేష్, ఈశ్వరయ్య యాదగిరి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

శివాలయ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలోని శివాలయం అభివృద్ధి కోసం జఫర్‌గడ్ నివాసి దాంశెట్టి రామయ్య-కోమలమ్మ కూమారుడు దాంశెట్టి సోమన్న-శ్రావ్య దంపతులు లక్ష రూపాయలను విరాళంగా అందించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. భక్తుల కోరికలను నెరవేర్చే అతి ప్రాచీనమైన ఈ శివాలయంలో సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలయ అభివృద్ధి కోసం తమ అమ్మమ్మ-తాతయ్యలు దాంశెట్టి కిష్టయ్య-వజ్రమ్మ,చిట్టిమళ్ళ సోమయ్య-రంగమ్మల జ్ఞాపకార్థం లక్ష రూపాయల విరాళాన్ని అందించినట్లు దాత దాంశెట్టి సోమయ్య తెలిపారు.



ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నియోజక వర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆపార్టీ నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర సూచనలతో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళా అధ్యక్షురాలు చింత జ్యోత్స్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మహిళల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నారగోని పద్మ, మహిళా నాయకులు అహల్య, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు చెన్నూరు విద్యార్థులు



నవతెలంగాణ-పాలకుర్తి

జాతీయస్థాయి సీనియర్ వుడ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు మండలంలోని చెన్నూరు విద్యార్థులు ఎంపికయ్యారు. నేటి నుండి 11 వరకు మహారాష్ట్రలోని నాగపూర్‌లో జరిగే 18వ జాతీయస్థాయి సీనియర్ వుడ్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు చెన్నూరు గ్రామానికి చెందిన కందిక ఆదర్శ్, బాల బోయిన సందీప్ ఎంపిక కావడం పట్ల జనతా యూత్ అధ్యక్షుడు దొంతమల్ల గణేష్ శనివారం హర్షం వ్యక్తం చేస్తూ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. గతంలో జాతీయ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి మెడల్స్ సాధించడం జరిగిందని తెలిపారు. ఆదర్శ్ ఇంటర్నేషనల్‌లో పాల్గొని భారతదేశానికి మంచి పేరు తీసుకువచ్చాడన్నారు. ఆదర్శ్‌కు కోచ్‌గా బాలబోయిన సందీప్ వ్యవహరిస్తున్నాడని తెలిపారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలని, జాతీయ స్థాయిలోనే చెన్నూరుకు ప్రత్యేక గుర్తింపు దక్కే విధంగా పోటీల్లో దూసుకుపోవాలని చెన్నూరు ప్రజలు ఆకాంక్షించారు.



మండలంలో కాపర్ వైర్ల దొంగతనాలు

- రైతన్నలకు ఇబ్బందులు - పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

కాపర్ వైర్ల దొంగతనాలతో బచ్చన్నపేట మండల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.గతరెండు నెలల నుండి మండలంలో బావుల దగ్గర మోటార్లు, స్టార్టర్లతో మొదలుపెట్టిన దొంగతనాలు నేడు శుక్రవారం రాత్రి ఏకంగా మండలంలోని ఆలీంపుర్ గ్రామ రైతులకు చెందిన ట్రాన్స్‌ఫార్మర్లు పగలగొట్టి వాటి లోపల కాపర్ వైర్‌లను దొంగిలించడంతో మండల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజురోజుకు దొంగతనాలు పెరుగుతున్నప్పటికీ అధికారుల్లో చీమకుట్టినట్లు కూడా కనపడకపోవడంతో మండల ప్రజలు తీవ్ర భయాందోళనలు చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకొని దొంగతనాలకు పాటుపడుతున్న వారిని పట్టుకుని ప్రజలకు నమ్మకం కలిగేలా ఉండాలని మండల ప్రజలు కోరుతున్నారు.



పద్మశాలీ సంఘం కృతజ్ఞతలు

నవతెలంగాణ-తరిగొప్పుల

మండలంలో పద్మశాలీ సంఘం మండలాధ్యక్షుడు డాక్టర్ మచ్చ నిత్యానందం ఆధ్వర్యంలో శనివారం కృతజ్ఞతా సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా డాక్టర్ నిత్యానంద మాట్లాడుతూ ఇటీవల కాలంలో బచ్చన్నపేట మండలంలోని కొడవలూరు సిద్దేశ్వర స్వామి ఆలయ చైర్మన్‌గా గాలి కృష్ణకు దేవస్థానం చైర్మన్ పదవి అప్పగించినందుకు దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో పద్మశాలీ వర్గానికి పెద్ద పీట వేయాలని కోరుతూ పదవీ బాధ్యతలు చేపట్టిన కృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరంతల వీరన్న, మచ్చ యాదయ్య,మాదాసు బిక్షపతి, తలకొక్కుల రవి, మచ్చ చిన్న యాదయ్య, అంకం ఆనందం, సత్తయ్య, సాంబార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాయిని వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నర్మెట్ట

మచ్చుపహాడ్ గుట్టల్లో వెలసిన నాయిని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో కొన్ని సంవత్సరాల నుంచి శివరాత్రి మరుసటి పురస్కరించుకొని బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభోగంగా తాజా మాజీ సర్పంచ్ రామిని శివరాజు ఆధ్వర్యంలో పూజారి ప్రయాగ నాగభూషణశర్మ వేద మంత్రోచ్చారణలతో కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 40సంత్సరం పైగా ప్రతి సంత్సరం నాయిని వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, మూడు రోజుల పాటు జాతర జరుగుతుందని భక్తులకు విద్యుత్, నీటి, వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు రాజిరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు పరిధుల యాదయ్య, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగాం నర్సింహారెడ్డి, భూక్యా జయరామ్ నాయక్, నర్మెట్ట బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సురేష్, పలుపార్టీ అధ్యక్షులు వస్పరి రాజు, రమేష్, మాజీ ఉపసర్పంచ్ కొంపెల్లిరాజు, వార్డు సభ్యులు, యువజన నాయకులు పాల్గొన్నారు.



నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలి

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్

నవతెలంగాణ-బచ్చన్నపేట



ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల బృందం చిన్నారంచర్ల తమ్మడపల్లి, పొచ్చన్నపేటతో పాటు పలు గ్రామాల్లో ఎండిపోయిన వరి పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈసందర్భంగా విజేందర్ మాట్లాడుతూ మండలంలో 20 వేల హెక్టార్లలో వరి, మొక్కజొన్న పంటలు ప్రధాన పంటలుగా ఉన్నాయని, ఎక్కువ భాగం బోర్లు, వ్యవసాయ బావుల ఆధారంగా పంటలు పండుతాయని, వర్షాలు లేక బోర్లు, బావుల కింద రైతులు సాగు చేస్తున్న వరి పొలాలు పొట్ట దశలో, కంకి దశలో ఉన్నాయని ఇప్పటికే మూడు మీటర్ల లోతులో భూగర్భ జలాలు అడుగంటి పోవడంవల్ల బోర్లు, బావులు ఎండిపోతున్నాయన్నారు. రైతులు ఇప్పటికే ఎకరాకు పాతిక వేల చొప్పున పెట్టుబడులు పెట్టి పూర్తిగానష్ట పోయారని, కళ్ళముందే నీరు లేక వరి పొలాలు ఎండిపోతుంటే రైతులు ఆవేదన చెందుతున్నారని, గత్యంతరం లేక పశువులను మేపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బోర్లు పూర్తిగా అడుగంటిపోయాయని, మండలంలో తాగునీటి ఎద్దడి ఏర్పడిందని, మూగజీవాలు అల్లాడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెరువులను కుంటలను నింపాలని, తద్వారా భూగర్భ జలాలు పెరిగి సాగు, త్రాగునీటి కొరత నుండి అరికట్టి ప్రజలను, రైతుల పంట పొలాలను కాపాడాలని వారి కోరారు. ఇప్పటికే ఎండిపోయిన పంటలకు సంబంధిత అధికారులు సర్వే నిర్వహించి ఎకరాకు 50 వేల రూపాయల పంట నష్ట పరిహారాన్ని అందించి కరువు నివారణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మినలాపురం ఎల్లయ్య, రామగళ్ళ అశోక్, అన్యబోయిన శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి సుధాకర్, అన్యబోయిన రాజుమణి, బాల నరసయ్య, నాగరాజు, కనుకయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధిలో సమన్వయంతో పని చేయాలి

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



నియోజకవర్గ అభివృద్ధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి, సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.శనివారం నియోజక వర్గ పరిధి ట్రైబల్ వెల్ఫేర్ శాఖా అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్, కొనసాగుతున్న పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలని తెలిపారు. అధికారుల పూర్తి పర్యవేక్షణలో మిగిలిన పనులు త్వరితగతిన జరిగేలా కాంట్రాక్టర్లను ఆదేశించారు. నియోజక వర్గంలో మొత్తంగా రూ. 40కోట్ల విలువైన 33 రకాల పనులతో కలిపి అనేక రోడ్లు కూడా మంజూరైనట్లు వివరించారు. ప్రజల సమస్యలను పరిష్కారంకోసం తనవంతు సహాయ సహకారాలు ఉంటాయని అలసత్వం వహించక అధికారులు చొరవచూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్‌వెల్ఫేర్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టరు పాల్గొన్నారు.

సొంత గూటికి చేరిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-కొడకండ్ల

కొడకండ్ల మండల సొసైటీ చైర్మన్ ఉమ్మడి వరంగల్ డిసిసిబి వైస్ చైర్మన్ పొందూరు వెంకటేశ్వర రెడ్డి, మండల కేంద్రానికి చెందిన వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దూరం సతీష్, మొండ్రాయి గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్ తండ రమేష్ గౌడ్, ఏడున్నవుల గ్రామానికి చెందిన రైతు సమన్వయ సమితి సభ్యుడు పొడిచెట్టి వెంకన్న, రామవరం గ్రామానికి చెందిన బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొమ్మగాని విక్రమ్ గౌడ్‌తో పాటు వివిధ గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ నాయకులు శనివారం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డిల సమక్షంలో టిఆర్ఎస్‌కి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. వీరి చేరికతో కాంగ్రెస్‌ని ఏం చేస్తారనే విమర్శలు వినిపియడమే కాక టిఆర్ఎస్‌లో చేసిన ఆగడాలు అన్యాయాలు అక్రమాలుచాలని వీరు పార్టీని వీడడం పట్ల టిఆర్ఎస్ శ్రేణులు పీడ విరగడైందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా 10 సంవత్సరాల అనంతరం నాయకులంతా తమ సొంత గూడైన కాంగ్రెస్‌లో చేరడం శుభ పరిణామం.





కాంగ్రెస్ గూటికి దర్దేపల్లి ఎంపీటీసీ...

పాలకుర్తి : ఎల్లారాయని తొర్రూరు చైర్మన్ గోనె మైసిరెడ్డితో పాటు వైస్ చైర్మన్ బానోతు రామ్ ధన్, ముగ్గురు డైరెక్టర్లు టిఆర్ఎస్‌కి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌లో చేరడం మరువక ముందే మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ ఎంపీటీసీ మంద వీరలక్ష్మి సోమయ్య వంద మంది కుటుంబాలతో కలిసి శనివారం ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎంపీటీసీ మంద వీరలక్ష్మి సోమయ్యకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌లో ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ పార్టీ పటిష్టత కోసం ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్, కాంగ్రెస్ ధర్దేపల్లి గ్రామాధ్యక్షుడు భూమండ్ల దం డయ్య, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, ముత్తారం ఎంపిటిసి బొమ్మగాని మానస భాస్కర్ గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ ఎంపీపీ గడ్డం యాకసోమయ్య, మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, భూక్య గోరియ నాయక్ పాల్గొన్నారు.



అంగరంగ వైభవంగా హరిహరుల రథోత్సవం

నవతెలంగాణ-పాలకుర్తి

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రాంగణం నుండి శనివారం అంగరంగ వైభవంగా హరిహరుల రథోత్సవం నిర్వహించారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు రథాన్ని విద్యుత్ దీపాలు, రంగు రంగుల పూలతో అలంకరించారు. శివపార్వతి, లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ విగ్రహాలను రథముపై ఏర్పాటు చేశారు. ఆలయ పాలక మండలి చైర్మన్ తిరుమల మాడభూషణి కృష్ణమాచార్యులు, కార్యనిర్వహణాధికారి భాగం లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించిన రథోత్సవాన్ని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య ప్రారంభించారు. రథోత్సవ కార్యక్రమాన్ని వాహన సేవకులు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుండి గ్రామపంచాయతీ, హనుమాన్ గుడి, జ్యోతిరావు పూలే చౌరస్తా, రాజీవ్ చౌరస్తా, మసీదు, ప్రాంతం నుండి ఆలయ వరకు శోభాయాత్ర సాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల ఎస్ఐలు మోడం సాయి ప్రసన్న కుమార్, శ్రావణ్, చెన్నకేశవులు, లింగారెడ్డి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు పెండ్లి మహేందర్ రెడ్డి, బోనగిరి సాగర్, మాదాస్ హరీష్ గౌడ్, ఐత రాజు, పన్నీరు వెంకన్న, గోపారాపు నాగేశ్వరరావు, తంగళ్ళపల్లి సోమసత్తయ్యాచారి, పళ్ళ నరసింహారెడ్డి, పన్నీరు వేణు, ధారావతు బుజ్జి, ఇనుముల నాగరాజు,పాటు అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, అనిల్, మత్తగజం నాగరాజు పాల్గొన్నారు.



కాట్రపల్లి శివాలయంలో కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని కాట్రపల్లి గ్రామంలో శుక్రవారం పురాతన మహాశివాలయంలో శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్వాయి రాజేశ్వర్ రెడ్డి, జ్యోష్ణ కళ్యాణ మహోత్సవానికి కావలసిన మొత్తంను అందించి నిర్వహించారు. చడం ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సైదమ్మ రవీందర్, ఉపసర్ప పుల్లశ్రీనివాస్ యాదవ్, ఎంపీటీసీ సునీతా దస్రు నాయక్, గ్రామ పెద్దలు పాల్వ వెంకటరెడ్డి, ఎదర పోయిన సూరయ్య, సిరికొండ మల్లయ్య, ఆలయ కమిటీ బాధ్యులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గెలుపు మొక్కు తీర్చుకున్న అభిమాని

నవతెలంగాణ-మరిపెడ



తన అభిమాన వ్యక్తి ఎమ్మెల్యేగా గెలిస్తే వచ్చే శివరాత్రికిశివుడిని వెండి నాగపడుగ బహుకరించనున్నట్లు ఓ అభిమాని మొక్కుకున్నాడు. అనుకున్నట్లే ఆ ఎమ్మెల్యే గెలవడంతో 27 తులాల వెండి నాగపడుగను శివాలయానికి అందజేసి తన అభిమానాన్ని చాటుకున్నాడు. వివరాల్లోకి వెలితే... మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం స్టేజితండ గ్రామ పంచాయతీ పరిధిలోని కుడియాతండాకు చెందిన జాటోతు భావుసింగ్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ వీరాభిమాని. ఈ క్రమంలో గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో డోర్నకల్ ఎమ్మెల్యేగా రాంచంద్రునాయక్ గెలిస్తే వచ్చే శివరాత్రికి వెండి నాగపడుగ బహుకరిస్తానని తన స్వగ్రామంలో ఉన్న 'శివుడు మోహన్ మహారాజ్' ఆలయంలో మొక్కుకున్నాడు. మహాశివరాత్రిని పురస్కరించుకొని తన సొంత డబ్బులు రూ.23 వేలు ఖర్చు చేసి 27 తులాల నాగపడుగను ఆలయానికి బహుకరించి ఎమ్మెల్యేపై తనకున్న అభిమానాన్ని భావుసింగ్ చాటుకున్నాడు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలో రంగాపురం గ్రామంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ప్రత్యేకమైనచొరవతో రంగాపురం గ్రామానికి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా సీసీ రోడ్లు మంజూరు చేశారు. శనివారం కేసముద్రం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్ గౌడ్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ జానీ, భూక్య దస్సింగ్, మాలోత్ జనార్దన్, భూక్య వీరన్న, మాలోత్ విజయ్, గుగులోత్ బాలాజీ, మాలోత్ రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన డీసీసీబీ డైరెక్టర్ 'చాపల'

నవతెలంగాణ-మరిపెడ



డీసీసీబీ డైరెక్టర్, మరిపెడ పిఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి శనివారం గాంధీ భవన్‌లో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ ఒడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మర్నేని రవీందర్ రావుతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. ఆయన చేరికతో పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



రోడ్డుపై నీరు ఇబ్బందుల్లో భక్తులు

- పట్టించుకోని ఆలయ అధికారులు

నవతెలంగాణ-పాలకుర్తి

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో సందర్భంగా శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అధికారులు నామమాత్రపు ఏర్పాట్లు చేయడంతో స్నాన ఘట్టాల వద్ద మురుగునీరు రోడ్డుపైనే ప్రవహిస్తుండటంతో భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్వామివారి కళ్యాణం సందర్భంగా భక్తులు వేలాదిగా తరలి రావడంతో స్నాన ఘట్టాల వద్ద స్నానాలు చేస్తున్న నీరంతా రోడ్డుపైకి రావడంపై భక్తులు ఆందోళన చెందారు. వృథాగా పోయే నీటికీ ఇంకుడు గుంత ఏర్పాటు చేయాల్సి ఉండగా ఆలయ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రోడ్డుపైకి చేరింది. మురుగునీరు రోడ్డుపై వృథాగా ప్రవహిస్తున్నప్పటికీ ఆలయ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, నామమాత్రపు చర్యలు చేపట్టడంతో ఇలాంటి పరిస్థితులు ఏర్పడతాయని భక్తులు వాపోయారు. ఇప్పటికైనా చర్యలు చేపట్టి మురుగు నీరు రోడ్డుపైకి రాకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు.

అపూర్వ ఘట్టం..అగ్నిగుండ ప్రవేశం..

నవతెలంగాణ-బచ్చన్నపేట



శుక్ర రాత్రి శివపార్వతుల కళ్యాణం, సామూహిక రుద్రాభిషేకాలు అర్ధరాత్రి వరకు కొనసాగాయి. అనంతరం వీరభద్రుని బియ్యం సుంకు, భద్రకాళికి ప్రత్యేక పూజలు నిర్వహించి అగ్నిగుండ ప్రజ్వలన గావించారు.శనివారం తెల్లవారుజామున అష్టదిక్పాల పూజలు, బలిహరణం అగ్నిపూజ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రధాన పూజారి ఓం నమశివాయతో పాటు అర్చకులు నిప్ప కనికలపై నడవగా పలువురు భక్తులు వారిని అనుసరించారు. నాలుగు రోజులుగా కొనసాగిన బ్రహ్మోత్సవాలకు ఈ సంవత్సరం అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు ఎటువంటి అసంఘటిత సంఘటనలు చోటు చేసుకోకుండా చూసిన పోలీసు అధికారులకు, అన్ని శాఖల అధికారులకు, పాత్రికేయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి చిందం వంశీ, అధికారులు చల్ల రాజేందర్ రెడ్డి, భాను ప్రసాద్, లక్ష్మీ కాంత్ రెడ్డి, మధు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



లక్ష్య సాధన కోసం ప్రతి విద్యార్థిని, విద్యార్థులు విద్యలో ప్రతిభనుకనబరిచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సూచించారు. మండలంలోని చెన్నూరులో మహర్షి విద్యా మందిర్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన వీడుకోలు సమావేశానికి ఝాన్సీ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పట్టుదలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పోటీ ప్రపంచంలో మహర్షి విద్యా మందిర్ 29 సంవత్సరాలుగా విద్యార్థిని, విద్యార్థులను తీర్చిదిద్దడంతో పాటు ఉన్నత శిఖరాలను అధిరోహించడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చారి, కరస్పాండెంట్ నరేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, ముత్తారం ఎంపీటీసీ బొమ్మగాని మానస భాస్కర్ గౌడ్, మాజీ సర్పంచులు పోగు శ్రీనివాస్, పుష్కురి పార్వతి రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీలు కారుబోతుల శ్రీనివాస్ గౌడ్, గడ్డం యాక సోమయ్య, పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారుబోతుల వేణు, మాజీ ఉపసర్పంచ్ ఆకారపు ఉపేందర్, మొలుగూరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు ఆదేశాల మేరకు శనివారం స్థానిక కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిర ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా సహకరించిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిర మాట్లాడుతూ దేశంలో మహిళలను ప్రోత్సహించిన పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. అనంతరం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రకు సంఘీభావంగా జిల్లా పార్టీ కార్యాలయం నుంచి ఒక కిలో మీటర్ వరకు యాత్ర చేసి ముగించారు. ఈ కార్యక్రమంలో కొమ్మూరి అరుణ, కొమ్మూరి దివ్య, మహిళా కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నీలం పద్మ, జనగామ మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ పుష్ప రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంగళ కళ్యాణి, సుంకరి నిర్మల, పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత, సోషల్ మీడియా కోఆర్డినేటర్ విజయలక్ష్మి, జనగామ మండల అధ్యక్షురాలు కామిని జయ, నర్మెట్ట అధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యలక్ష్మి, తరిగొప్పుల మండలాధ్యక్షురాలు చొక్కారపు రమ, బచ్చన్నపేట మండలాధ్యక్షురాలు వేణు వందన, మహిళా కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



తారు రోడ్లపై ముళ్ల కంపలు తొలగింపు

'నవతెలంగాణ' వార్తకు స్పందన



నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పలు గ్రామాల్లో ఉన్న తారు రోడ్లపై నిండిన కంపను తొలగించడానికి శనివారం పనులు ప్రారంభించారు. ఈనెల 4న (సోమవారం) నాడు 'ముళ్ల కంపలతో నిండిన తారు రోడ్లు' (పట్టించుకోని అధికారులు-ఇబ్బందుల్లో వాహనదారులు) అనే శీర్షిక **'నవతెలంగాణ'** రావడంతో అధికారులు స్పందించారు. శనివారం గిరిపురం నుండి రాంపురం వరకు తారు రోడ్లపై ఉన్న ముళ్ల కంపను జేసీబీ ద్వారా తొలగిస్తున్నారు. రోడ్డు భవనాల శాఖ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సదర్ కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు. కంప తొలగిపోవడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా **'నవతెలంగాణ'**ను పలు గ్రామాల ప్రజలు అభినందించారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బలరాం నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా ఎంపికైన మాజీ కేంద్రమంత్రి మంత్రి పోరిక బలరాం నాయక్ కుటుంబ సమేతంగా శనివారం హైదరాబాదులో సీఎం నివాసంలో రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. బలరాం నాయక్ 2009లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ నుంచి గెలిచి కేంద్రమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. కాంగ్రెస్ నుంచి 2014లో ఎంపీగా, 2018లో మహబూబాబాద్ అసెంబ్లీ ఎమ్మెల్యేగా, 2019లో మళ్లీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. ప్రస్తుతం మళ్లీ ఎంపీ అభ్యర్థిగా ఎంపికై రంగంలో ఉన్నారు. రాబోయే ఎన్నికల్లో నిర్వహించాల్సిన ఎన్నికల ప్రణాళికలను చర్చించారు.



మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- తక్కెళ్ళపల్లి సంధ్యారాణి

నవతెలంగాణ-మహబూబాబాద్

నేటి ఆధునిక సమాజంలో పోటీ ప్రపంచంలో ప్రతి ఆర్థిక స్వావలంబన సాధించాలని ఉపాధి, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో రాణించాలని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు సతీమణి గౌతమీ కళాశాల ఇంచార్జ్ తక్కెళ్ళపల్లి సంధ్యారాణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మహబూబాబాద్‌లోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో యాళ్ల సత్తిరెడ్డి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. మహిళలు వంటింటికే పరిమితం కారాదని తమకు తెలిసిన సృజనాత్మక రంగాల్లో ఉపాధి వెతుక్కోవాలని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల హేమలతా రెడ్డి, కౌన్సిలర్ యాళ్ల పుష్పలత రెడ్డి పాల్గొన్నారు.



బలరాం నాయక్‌కు ఎంపీ టికెట్ ఇవ్వడంపై హర్షం

నవతెలంగాణ-బయ్యారం

మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోరిక బలరాం నాయక్‌కు కాంగ్రెస్ అధిష్టానం మహబూబాబాద్ ఎంపీ టికెట్ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు వడ్లమూడి సురేష్ తెలిపారు. శనివారం మండలంలోని గంధంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేరుస్తుందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులు గెలవడం తథ్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గోగినేని సీతారామయ్య, రామనాథం, రమేష్, సీత్యా తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి నల్లా పైపులు కాల్చివేత



నవతెలంగాణ-దెస్క్

మండల కేంద్రంలోని పగిడిపల్లి వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన చెత్తాచెదారానికి నిప్పు పెట్టడంతో గ్రామానికి వచ్చే మంచినీటి నల్లా పైపు కాలిపోయింది. శనివారం గ్రామానికి మంచినీటి సరఫరా నిలిచిపోయింది. స్థానికులు అందించిన సమాచారంతో ఎంపీవో యాకయ్య పైపులైను పరిశీలించారు. ఇంతకుముందు కూడా ఈ విధంగానే నల్లాల పైపులు కాలిపోయాయి. ఇది కావాలనే గుర్తు తెలియని వ్యక్తులు కాలుస్తున్నారా..? అనే అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.



మాట ఇచ్చి నిలుపు కోవడమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-గూడూరు

ప్రజా సంక్షేమ పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఇచ్చిన పలు సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాక గెలిచిన కొద్ది రోజుల్లోనే మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఇచ్చిన మాట ప్రకారం పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని జిల్లా కాంగ్రెస్ నాయకులు మాధవపెద్ది రమేష్ చందర్ రెడ్డి, మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షులు చిట్ట వెంకన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మురళి నాయక్ గెలిచిన కొద్ది రోజుల్లోనే మండలంలోని వివిధ గ్రామాలకు 68 సీసీ రోడ్లు ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద మూడు కోట్ల 40 లక్షలతో మంజూరు, మండలంలో వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి పలు దేవాలయాలకు సిడిఎఫ్ గ్రాంట్ నుండి సుమారు 60 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. గోవిందపురం గ్రామంలో ఆర్ అండ్ బి కాజువే 50 లక్షల రూపాయల నిధులతో మంజూరు చేశారని, రోడ్ల వెడల్పులో భాగంగా ఎన్‌హెచ్ 365 పలు గ్రామాల ఇంటర్నల్ రోడ్లకు సుమారు 22 కోట్ల రూపాయలు మంజూరు చేయడమే కాకుండా మండలంలో వివిధ గ్రామాల్లో అసంపూర్తిగా గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం కోసం, నూతనంగా ఏర్పాటు చేసే కొత్త భవనాల కోసం నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, తెలంగాణ ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి త్వరలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారం చుడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బొల్లికొండ మధు, జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, జిల్లా సహాయ కార్యదర్శి అర్రెమ్ వీరస్వామి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి, ఎడ్ల నరేష్ రెడ్డి, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి రసూల్, గూడూరు గ్రామ పార్టీ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, మండల కార్యదర్శి సూర్య గంగయ్య సీనియర్ నాయకులు పూజారి శంకర్, బుర్ర జోగులు, ఏదుల ఆది నారాయణ, గోపగాని శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

శక్తి ఫిట్నెస్ రన్



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని అయోధ్యపురం గ్రామంలో స్వర్ణ భారతి గ్రామ సంఘం మహిళా దినోత్సవ పురస్కరించుకొని శనివారం నెహ్రూ యువ కేంద్రం వరంగల్, మహబూబాబాద్ ఆధ్వర్యంలో నారి శక్తి ఫిట్నెస్ రన్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ రన్‌లో ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి సావిత్రి, రెండవ బహుమతి చిలకమ్మ, మూడో బహుమతి స్రవంతి పొందారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపీఎంరవీందర్, సిసి ఐలయ్య, ఆశ సిఏ శారద, గ్రామ సంఘం ప్రతినిధులు సభ్యులు పాల్గొన్నారు.

డోర్నకల్‌లో బీఆర్ఎస్‌కు భారీ షాక్..!?

- కాంగ్రెస్‌లో చేరేందుకు రహస్య మంతనాలు..!



నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు దెబ్బ మీద దెబ్బ తగులుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన ఆ పార్టీకి మరో ఎదురు దెబ్బ తగులుతుంది. ఈనేపథ్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి నేతృత్వంలో జిల్లాలోని ముఖ్య నేతలంతా పార్టీ మారేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. శనివారం మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం గ్రామంలో నూకల నరేష్ రెడ్డి ఇంట్లో నియోజకవర్గంలోని ముఖ్య నేతలతో ఆయన రహస్య మంతనాలు జరిపినట్లు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఈనెల 17 లేదా 18న కాంగ్రెస్‌లోకి చేరేందుకు వ్యూహరచన చేస్తున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తుంది. నూకల నరేష్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల కంటే ముందే కాంగ్రెస్‌లో చేరాలని ఆలోచన ఉన్నప్పటికీ ఆనాటి మంత్రి కేటీ రామారావు, సత్యవతి రాథోడ్ బుజ్జగింపుతో తాత్కాలికంగా వాయిదా వేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రెడ్యానాయక్ గెలుపు కోసం నరేష్ రెడ్డి కృషి చేసినప్పటికీ రెడ్యానాయక్ కుటుంబ పాలనపై గిరిజనుల్లో తీవ్రమైన వ్యతిరేకతతో కాంగ్రెస్‌ని భారీ మెజార్టీతో గెలిపించారు. దీంతో బీఆర్ఎస్‌లో ఆనాటి నుండే ముసలం మొదలైంది. ఈ మధ్యకాలంలో పార్లమెంటు ఎన్నికలు వేగవంతంగా ముందుకు వస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన తర్వాత నరేష్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరాలని తీసుకున్న నిర్ణయాన్ని కార్యకర్తలు స్వాగతిస్తున్నారు. నరేష్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరికతో రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరిగే అవకాశం ఉంది. ఈ రహస్యమంతనాలలో పాల్గొన్న వారిలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, జెడ్పి వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, ఒడిసిఎంఎస్ చైర్మన్ నూకల వేణు గోపాల్ రెడ్డి, గుండ్రాతి మడుగు పిఏసిఎస్ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మరిపెడ మాజీ సర్పంచ్ పానుగోతు రామ్ లాల్, నియోజవర్గంలోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

ప్రజా సమస్యలు విస్మరించిన మోడీ సర్కార్

- సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా

జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి



నవతెలంగాణ-తొర్రూరు

గత తొమ్మిదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్(ప్రజాపంథా)మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. శనివారం తొర్రూర్‌లోని ఆర్టీసీ బస్‌స్టాండ్ వద్ద ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి రాయల సుభాష్ చంద్రబోస్ 8వవర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ మోడీ ప్రభుత్వం రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం తెస్తానని ఇచ్చిన హామీ అమలు చేయలేదన్నారు. హామీల అమలు కోసం ఢిల్లీకి వచ్చిన రైతులపై కాల్పులు జరిపి రైతు ఆదాయం రెట్టింపు చేస్తానని అబద్ధపు ప్రచారాన్ని చేస్తున్నారని విమర్శించారు. దేశంలో 44 కోట్ల మందిగా ఉన్న సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులను మరింత దోచుకోమని ఉన్న లేబర్ చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్‌లను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మూడోసారి అధికారంలోకి మోడీ సర్కారు వస్తే భారత రాజ్యాంగం అది ఇచ్చిన హక్కులు, రిజర్వేషన్లు పూర్తిగా రద్దై పోనున్నాయన్నారు. బీజేపీ ప్రభుత్వంను రానున్న ఎన్నికలలో చిత్తుగా ఓడించాలని ప్రజానీకానికి పిలుపు నిచ్చారు. సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలు అమలు చేయకపోతే ఉద్యమం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, ఉడుగుల రాములు, సెగ్గం యాకయ్య, డివిజన్ అధ్యక్షులు ఎర్రగొండ ప్రవీణ్, సుమన్,వెంకన్నప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హరీష్ రావు వ్యాఖ్యలను ఖండించిన ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

రైతులకు రైతుబంధు ఆపి ఏసీ కింద ఉండే ఉద్యోగులకు మాత్రం వేతనాలను ఒకటో తారీఖున ఇస్తున్నారని ఎటకారంగా మాట్లాడిన శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యంగా ఉన్నాయని టిపిటిఎఫ్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సూరం ఉపేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడూ ఒకటో తారీకున వేతనాలు, ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను ఇవ్వకుండా ఆర్థిక మంత్రిగా విఫలమై ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేసి, ప్రభుత్వ ఉద్యోగుల మనోభావాలు దెబ్బతినే విధంగా నేడు ఈ విధంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

రాష్ట్ర స్థాయి ఆహ్వానిత నాటిక పోటీలు

నవతెలంగాణ-తొర్రూరు

చైతన్య కళా సమాఖ్య రాష్ట్రస్థాయి ఆహ్వానిత నాటక పోటీలు, ప్రదర్శనలు రేపటి నుండి 15 వరకు జరుగుతాయని సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు మన్నూరి ఉమ, సుంకరనేని పినాకపాణి తెలిపారు. శనివారం స్థానిక విశ్రాంతి భవనంలో జరిగిన చైతన్య కళా సమాఖ్య కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రాష్ట్ర స్థాయి తెలుగు ఆహ్వానిత నాటక పోటీలు మున్సిపాలిటీ పరిధిలోని గరుగుబావి వీధిలో గల చైతన్య కళా సమాఖ్య వేదికలో నిర్వహిస్తున్నమని తెలిపారు. ఈ పోటీలను ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ప్రారంభిస్తారని, పోటీల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని పేరొందిన రంగస్థలం కళాకారులు పాల్గొంటున్నారని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా సురేందర్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతిఘటనోద్యమాలు నిర్మించడమే రవన్నకు నిజమైన నివాళి



నవతెలంగాణ-బయ్యారం

బలమైన ప్రతిఘటనోద్యమాలను నిర్మించడమే రవన్నకు అర్పించే నిజమైన నివాళి అని (సీపీఐ ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని వెంకట్రాంపురం దొరన్న స్మారక భవనంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి, అమరజీవి రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) 8వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూమి, భుక్తి, ఈ దేశ విముక్తి కోసం జరిగే పోరాటాలలో ఆయన క్రియాశీలక పాత్ర పోషిస్తూ ప్రతిఘటన ఉద్యమ దళాలను సుదీర్ఘకాలం పాటు నడిపించాడని కొనియాడారు. విద్యార్థి దశ నుండి తుదిశ్వాస విడిచే వరకు అజ్ఞాతవాసం గడిపిన ఆదర్శ కమ్యూనిస్టు విప్లవ యోధుడన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఘటన ఉద్యమాలను ఉధృతంచేయవలసిన అవసరం ఉందని, ఆయన ఆశయ సాధన కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర కోశాధికారి కొక్కు సారంగపాణి, పిఓడబ్ల్యూ మండలాధ్యక్షురాలు బొల్లం సోమక్క, నాయకులు నందగిరి సత్యం, తూముల నరసింహారావు, వల్లాల బిక్షం, అజ్మీర తేజ, మాలోతు బిక్షం, చందు వెంకన్న, లక్కం గంగారావు, భీముడు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో...

మండల కేంద్రంలోని వేములపల్లి వెంకటప్పయ్య స్మారక భవనంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో జక్కుల యాకయ్య అధ్యక్షతన రవన్న వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి జిల్లా కార్యదర్శి చంద్రన్న మాట్లాడుతూ ఆదివాసుల విముక్తి కోసం ఆదివాసులకు భూమిపై హక్కు కల్పించడం కోసం 40 సంవత్సరాల అజ్ఞాత జీవితంలో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించిన గొప్ప విప్లవ యోధుడు రవన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి జగ్గన్న, బయ్యారం సంయుక్త మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం, పార్టీ డివిజన్ నాయకులు భాస్కర్ రెడ్డి, నాయకులు ధనంజయ, పూర్ణచంద్ర రెడ్డి, కృష్ణ, శీను తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని సస్పెండ్ చేయాలి

- మైనార్టీ నాయకులు మహ్మద్ అమీర్

నవతెలంగాణ-తొర్రూరు

మతాల పట్ల విద్వేషాలు సృష్టించే వ్యక్తులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని మైనార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ అమీర్ ప్రభుత్వాలను కోరారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో శనివారం మైనార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ అమీర్ మాట్లాడుతూ ఢిల్లీలోని ఇందర్ లోక్ ఏరియాలో గల మసీదులో నమాజ్ చదువుకోవడానికి స్థలం లేకపోవడంతో రోడ్డుపై నమాజ్ చేస్తున్న ముస్లిం సోదరులను ఢిల్లీలోని ఇందర్ లోక్ ఏరియాకి సంబంధించిన ఒక ఎస్ఐ కాలుతో తన్నడం సభ్య సమాజం తల దించుకునేలా చేయడం సిగ్గు చేటని తెలిపారు. ముస్లింల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆ ఎస్సై వ్యవహరించడం చాలా దారుణమన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృత్తం అయితే ముస్లింల ఆగ్రహానికి ఢిల్లీ, కేంద్ర ప్రభుత్వాలు గురికాక తప్పదని హెచ్చరించారు.

అభివృద్ధిని చూసి కాంగ్రెస్‌లో చేరుతున్నారు

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడు నెలలుగా చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లో మంచి స్పందన కలిగిస్తున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి విశేష స్పందన లభించి పార్టీలో చేరడానికి వివిధ పార్టీల నాయకులు ముందుకు వస్తున్నారని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విస్తృత స్థాయి కార్యక్రమాలతోనే వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున కాంగ్రెస్‌లోకి వస్తున్నారని, వాళ్ళందరినీ కాంగ్రెస్‌ఆదరిస్తుందని, ఎవరికి ఏ స్థాయిలో ప్రాధాన్యత ఇవ్వాలో అలాగే ప్రాధాన్యత లభిస్తుందని పేర్కొన్నారు. పాత నాయకులు, కొత్త నాయకులు సమన్వయంతో కలిసికట్టుగా పని చేసి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించాలని ఆమె పిలుపు నిచ్చారు. కేసీఆర్ కూతురు కవిత ధర్నా చౌక్ వద్ద శివరాత్రి రోజున ధర్నా చేసిందని, ఆమె వైఖరి చూస్తే నవ్వొస్తుందని, వెయ్యి ఎలుకలు తిన్న పిల్లి పుణ్యం కోసం తీర్థ యాత్రలకు పోయిన చందంగా కవిత వైఖరి ఉందన్నారు. ఇంతకాలం పక్కన పెట్టిన జాగృతిని మళ్ళీ తెరిచిందనీ, తెలంగాణ జాగృతి పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడైనా మహిళల గురించి మాట్లాడారా..? ఎన్నడూ గుర్తుకు రాని మహిళలు పదవి పోగానే కవితకు గుర్తుకు వచ్చారా..? అని మండిపడ్డారు. కల్వకుంట్ల కవిత మహిళల కోసం ఎలాంటి రాజకీయాలు చేయాల్సిన అవసరంలేదని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మండిపడ్డారు.

అగస్తేశ్వర స్వామి కళ్యాణంలో భక్తులకు ఇక్కట్లు



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం అబ్బాయి పాలెం శివారున జరుగుతున్న గుట్ట జాతరకు పోటెత్తిన భక్తజనం తరలివచ్చారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు జాతర సాగింది. శ్రీ కొరివి వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ముగించుకొని ఈ జాతరకు ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలతో పాటు తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. జాతరకు వచ్చిన భక్తులకు గర్భగుడిలో అర్చనలు ప్రత్యేక పూజలు చేస్తున్న సమయంలో ఆలస్యం అవుతుందని భక్తులు ఆలయ అధికారులపై మండిపడ్డారు. గర్భగుడి ఇరుకుగా ఉండడంతో భక్తులు ఇబ్బంది పడ్డట్లు పలువురు పేర్కొన్నారు. ఇంత జరుగుతున్న దేవదాయ శాఖ అధికారులు ఈ జాతర వైపు కన్నెత్తి చూడకపోవడం శోచనీయం. అబ్బాయిపాలెం గుట్టపైన అగస్తేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం శుక్రవారం రాత్రి వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన పూజారి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో అబ్బాయి పాలెం గ్రామం నుండి తలంబ్రాల బియ్యం గుట్ట పైకి తరలించి స్వామి వారి కల్యాణం నిర్వహించినట్లు పూజారి తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులుగా హుస్సేన్

నవతెలంగాణ-మహబూబాబాద్

నేషనల్ కమిషన్ ఆఫ్ షెడ్యూల్ ట్రైబ్స్ కమిటీ సభ్యులుగా బీజేపీ మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి జాటోత్ హుస్సేన్ నాయక్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు కేంద్ర అదనపు కార్యదర్శి ఆర్. జయ ఉత్తర్వులు జారీ చేశారు.



పార్టీ మారడంపై విమర్శించే అర్హత ఎవరికి లేదు

- తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య

నవతెలంగాణ-తొర్రూరు

పార్టీ మారడంపై విమర్శించే అర్హత ఎవరికి లేదని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంచు సంతోష్‌తో కలిసి రామచంద్రయ్య మాట్లాడుతూ కాంగ్రెస్‌ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన6 గ్యారెంటీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న క్రమంలో పట్టణ ప్రజల ఆకాంక్షల మేరకు కాంగ్రెస్‌లో చేరామని, పట్టణంలో 60 కోట్ల అభివృద్ధి పనులు పూర్తిచేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలవడంతో పనులు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం వల్ల గత ప్రభుత్వంలో మిగిలిన పనులు పూర్తి చేయడానికి, ప్రజలకు ఇచ్చిన హామీ నేరవేర్చడానికే కాంగ్రెస్‌లో చేరడం జరిగిందన్నారు. పదవులను అడ్డుపెట్టుకొని కమిషన్ల పేరుతో ఎవరు ఆర్థికంగా ఎదిగారో ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాజకీయంగా ఎవర్ని బొంద పెట్టాలో ప్రజలకు తెలుసన్నారు. ప్రజల కోసమే రాజకీయాల్లోకి వచ్చానని ప్రజల అభివృద్ధి కోసమే పార్టీ మారడం జరిగిందన్నారు. పార్టీకి, పదవులకు రాజీనామా చేయమనే హక్కు తొర్రూరు జడ్పీటీసీకి లేదన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, గంజి ప్రసాద్ రెడ్డి, దొంగరి శంకర్, బచ్చలి లక్ష్మణ్, ముదసాని సురేష్, ధర్మారపు మహేందర్, జలగం వెంకన్న, బానోత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



మహిళా హక్కులను రక్షించుకోవాలి

- ఐద్వా నాయకురాలు సుర్ణపు సావిత్ర

నవతెలంగాణ-మహబూబాబాద్

తరతరాలుగా మహిళలు పోరాడి సాధించుకున్న హక్కులను కొనసాగించుకోవడానికి మలిదశ పోరాటాలు నిర్వహించాల్సిన అవసరమే ఎంతైనాఉందని ఐద్వా నాయకురాలు సుర్ణపు సావిత్ర అన్నారు. శుక్రవారం రాత్రి కేవీపీఎస్ ఆధ్వర్యంలో 30 వ వార్డులో కేక్‌కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుర్ణపు సావిత్ర, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెర రామ్మూర్తి మాట్లాడారు. బూర్జువా రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నంతకాలం మహిళలకు హక్కులకు రక్షణ కరువుతుందన్నారు. ప్రతిమహిళా ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో మీసాల స్వరూపరాణి, చీపిరి యాకయ్య, మచ్చ వెంకన్న, నాగేల్లి సురేష్, తలారి సైదమ్మ, చేరాల రాజేశ్వరి, బజ్జూరి రాజేశ్వరి, బొల్లంపల్లి సువర్ణ, పిట్టల ఉపేందర్, వెంకటాద్రి, ఎడబోయిన పూల సురేష్, శ్రీనివాస్ మహిళలు పాల్గొన్నారు.



బీసీ ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించాలి

- బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఓంకార్

నవతెలంగాణ-తొర్రూరు

బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం బీసీఉద్యోగులు అంతా ఐక్యంగా ఉద్యమించాలని బీసీ ఉద్యోగుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దొంతోజు ఓంకార్ పిలుపు నిచ్చారు. శనివారం డివిజన్ కేంద్రంలోని స్థానిక జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో హెచ్ఎం జెల్ల లక్ష్మీనారాయణ బీసీ ఉద్యోగుల సంఘం నూతన డైరీలను ఆవిష్కరించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఓంకార్ మాట్లాడుతూ బీసీ ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించడానికి ఈ సంఘం ఏర్పడిందన్నారు. బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గునిగంటి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొరివి సుధాకరా చారి, ఉల్లి విద్యాసాగర్, డివిజన్ బాధ్యులు పోలోజు శ్రీనివాస్, దాసరి చంద్రమౌళి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అనివార్యం

- హెచ్ఎం కళ్లెం వెంకటరెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలు సహకారం అనివార్యం అని ఆమనగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం పాఠశాలలో కీర్తిశేషులు ఇస్లావత్ బిచ్చ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ఇస్లావత్ కోటి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలాస్టి రమేష్, బి. హరి నాయక్, పుష్పవతి, శారద, విజయ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో మనీషాకు 50 వేల రూపాయలు అందజేత

నవతెలంగాణ-బయ్యారం

దాతల సహకారంతో అందిన 50వేల రూపాయలను మనీషా కుటుంబానికి శనివారం మిత్రబృంద సభ్యులు అందజేశారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన పోతురాజు మనీషా గత కొంతకాలంగా నరాల బలహీనత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతుంది. బయ్యారం మిత్ర బృందం ఆధ్వర్యంలో సమాచారం తెలపడంతో ఎంతోమంది మానవతదృక్పథంతో స్పందించి పోతురాజు మనీషా నాగరాజు కుటుంబానికి సహాయ సహకారాలు అందించారు. చికిత్స పొందుతున్న పోతురాజు మనీషాను పరామర్శించి నిమ్స్ హాస్పిటల్లో వారి భర్త నాగరాజుకు 50,000 రూపాయలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో తులం రాజేష్, తుడుం వీరభద్రం, గంట శ్రీనివాస్, హెచ్చు రమేష్, సోమవరపు రవి, జినక లక్ష్మీనారాయణ, పోతురాజు రాజశేఖర్, మిత్ర బృందం సభ్యులు కొమిరె జనార్ధన్, శెట్టి థామస్, మరికంటి నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.



ఏజెన్సీలో తాగునీటి ఎద్దడికి ప్రత్యేక చర్యలు

అడిషినల్ కలెక్టర్ పి.శ్రీజ



నవతెలంగాణ-వెంకటాపురం

ఈ నెల 7నుంచి 15వరకు ఏజెన్సీలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అడిషినల్ కలెక్టర్ పి.శ్రీజ పేర్కొన్నారు. శనివారం మండలంలో ఆకస్మి కంగా పర్యటించారు. ఈ సందర్భంగా తాగునీటి ఎద్దడిపై తీసుకుంటున్న చర్యలు, బోర్ల మరమ్మతులు, పైపులైన్ల లీకేజీ, ఏజెన్సీలో తాగునీటి సమస్యాత్మక ప్రాంతాల వివరాలను ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ పంచాయతీల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం స్థానిక పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. సమీపంలోని హరితా హారం నర్సరీలను పరిశీలించారు. కొన్ని మొక్కలు, ఎండిపోవడం, మొలుక ఎత్తక పోవడం గమనించి మొక్కల సంరక్షణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జ్వరాలపై ఆందోళన చెందొద్దు

డిప్యూటీ డీఎంహెచ్ఓ విపిన్‌కుమార్



నవతెలంగాణ-వాజేడు

జ్వరంతో బాధపడుతున్న వ్యక్తులకు దూరంగా ఉండి మాస్కులు ధరించాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని డిప్యూటీ డీఎం హెచ్ఓ విపిన్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన వాజేడు పీహెచ్‌సీని తనిఖీ చేశారు. అనంతరం గుమ్మడిదొడ్డి గ్రామంలో ఇంటింటి సర్వేలో వ్యాధితో బాధపడుతున్న వ్యక్తుల నుండి రక్త నమోనాలు, తట్టు స్వాప్ పరీక్షలను నిర్వహించి నమూనాలను జిల్లా కేంద్రానికి తరలించారు. అనంతరం విపిన్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలో జ్వరాలు తగ్గుముఖం పట్టాయని, అతికొద్ది మంది కోలుకునే దశలో ఉన్నాయని తెలిపారు. ఎలాంటి ప్రమాదం లేదని, భయాందోళనకు గురికావొద్దని గ్రామస్తులకు సూచించారు. ఎవరికైనా జ్వరం వస్తే కుటుంబ సభ్యులు మాస్కులు ధరించి భౌతిక దూరం పాటించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు మహేంద్ర, అభినయ, రాహుల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అభయారణ్యంలో బోర్‌వెల్‌ల అక్రమ దందా..!

- అడవుల్లో యథేచ్ఛగా వెలుస్తున్న బోర్లు
- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- అటవీ శాఖ, బోరు యజమానుల మధ్య రహస్య ఒప్పందాలు
- ఆయా ప్రాంతాల రైతుల ఆందోళన

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)

ములుగు జిల్లా ఏటూరునాగారం అభయారణ్యంలో వన్యప్రాణి విభాగ ప్రాంతాల్లో రాత్రికి రాత్రే కొంతమంది అడవుల్లో బోర్లను వేస్తూ చట్టాలను తుంగలో తొక్కుతున్న అటవీ శాఖ అధికారులలో చలనం కనిపించడం లేదు. అడవుల్లో ఎలాంటి బోరు నిర్మాణాలను చేపట్టేందుకు అనుమతులు లేకపోయినా వలసవాదులు కొంతమంది అడవులను నరికి భూములను సాగు చేయడమే కాకుండా ఏకంగా బోర్లను వేస్తున్నారు. బోర్‌వెల్ యజమానులు భూమి సాగుదారులతో రేటు మాట్లాడుకొని కమిషన్ రూపేనా సంబంధిత ఫారెస్టు అధికారులతో ఒప్పందం కుదుర్చుకుంటున్నారు. రాత్రి సమయాల్లో ఫారెస్ట్ అధికారులు నీటిబోర్లకు అనుమతులు ఇస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అడవుల్లో చిన్న గొయ్యి తీసినా వారిపై కేసులు పెట్టే ఫారెస్ట్ అధికారులు బోర్లు వేయడానికి ఎలా అనుమతిస్తున్నారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గ్రామాల్లో రెవెన్యూ భూముల్లో వేయించు కుంటున్న తరుణంలో అక్కడికి వెళ్లి స్థలాన్ని పరిశీలించి రెవెన్యూ స్థలం అయితే బోర్లకు అనుమతి ఇస్తున్నారు. అలాంటిది ఏ అనుమతి లేకుండా అడవుల్లో బోర్లు వెలుస్తు న్నాయంటే అటవీశాఖ అధికారులు లంచాలకు మరిగి దగ్గరుండి వారితో బోర్లు వేయిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వందల ఫీట్లలోతుల్లో బోర్లను దింపడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని ఆ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫారెస్టు అధికారులకు ఈవేమీ పట్టనట్లు చోద్యం చూడడం సిగ్గుచేటని పలువురు విమర్శిస్తున్నారు. అయితే పగలంతా అక్కడ ఏదో పనులు చేసినట్లు నటించి రాత్రి కాగానే బోర్‌వెల్ మిషన్‌ను తీసుకువచ్చి వందల ఫీట్లలోతుల్లో బోర్లను దింపుతున్నారని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.



ములుగు జిల్లాలోని ఏటూరునాగారం, కన్నాయి గూడెం, మంగపేట, తాడ్వాయి, గోవిందరావుపేట, వాజేడు, వెంకటాపురం(కె) మండలాల్లో ఫారెస్టు అధికారులు, బోర్‌వెల్ యజమానులు కుమ్మక్కై అటవీశాఖ భూముల్లో బోర్ల దందా జోరుగా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు మండల వ్యాప్తంగా చర్చనీయాంశ మయ్యాయి. అటవీశాఖ ఉన్నతాధికారుల అండదండలతో సెక్షన్, బీట్ అధికారులు స్థలాలకు వెళ్లి కమిషన్ మాట్లాడుకుని బోర్లు వేసేందుకు సహకరిస్తున్నారనేది బహిరంగ రహస్యం.

తాజాగా శనివారం రొయ్యూర్, చెల్పాక బీట్ పరిధిలో నాలుగు రోజుల్లో పది బోర్లను వేసినట్టు సమాచారం. ఈ విషయమై సంబంధిత బీట్ ఆఫీసర్‌ను వివరణ కోరగా మా దృష్టికి అలాంటి విషయాలు ఏమీ రాలేదు. ఒక వేళ అలా అనుమతులు లేకుండా ఫారెస్టు భూముల్లో బోర్లు వేస్తే వారిపై చట్టపరమైన చర్యతీసుకుంటామని తెలిపారు.



సీఎంను కలిసిన బలరాం నాయక్

నవతెలంగాణ-ములుగు

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఎంపికైన పోరిక బలరాంనాయక్ శనివారం మొదటిసారి కుటుంబ సమేతంగా సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బలరాంనాయక్ మాటా డుతూ మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేలను, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులను, రాష్ట్ర నాయకులు కలుపు కొనిపోయి సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.



తాగునీటి కోసం తక్షణ చర్యలు చేపట్టాం

సీతారాంపురం గ్రామాన్ని పరిశీలించిన అధికారులు

నవ తెలంగాణ వార్తకు స్పందన

నవతెలంగాణ-గణపురం

మండలంలోని సీతారాంపురం గ్రామంలో మన్నెపు కాలనీలో శనివారం డీపీఓ నారాయణరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ మల్లేశం. ఆర్డబ్ల్యూఎస్ డీఈఈలు మధు, పరమేశ్వరి, ఎంపీడీవో ఎల్.భాస్కర్ గ్రామాన్ని సందర్శించారు. సీతారాంపురం గ్రామస్తులకు తాగునీటి ఎద్దడి లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. శుక్రవారం 'నవ తెలంగాణ' పత్రికలో 'రెండు నెలలుగా తాగునీటి తిప్పలు' అనే వార్త స్టేట్ పేజీలో ప్రచురితమైంది. దీంతో అధికారులు వెంటనే స్పందించారు. హుటాహుటిన సీతారాంపురం గ్రామానికి చేరుకొని గ్రామస్తులతో సమావేశమై సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఆ గ్రామానికి చెందిన రైతు బాలాజీ రమణాచారి పొలంలో పైపులు వేస్తుండగా కాలనీకి వెళ్లాల్సిన మిషన్ భగీరథ పైప్‌లైన్ ధ్వంసమైందని, దీంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడినట్టు అధికారులు గ్రామస్తులకు వివరించారు. తాత్కాలికంగా గ్రామపంచాయతీ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తామన్నారు. పైప్‌లైను 24 గంటల్లో సరిచేసి నీటిని యథావిధిగా కొనసాగిస్తామని, ఎస్సీ కాలనీలో నీటి ఎద్దడి సమస్య పునరావతం కాకుండా శాశ్వతంగా కాలనీలో బోరింగ్ వేయడానికి కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపిస్తామని హామీ ఇచ్చారు. బోర్ మోటర్ కాలి పోయిందని, కొత్త మోటర్ బిగిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రశాంత్ పంచాయతీ కార్యదర్శి కాలనీవాసులు పాల్గొన్నారు.



లబ్ధిదారులు ఈకేవైసీ చేసుకోవాలి

అదనపు కలెక్టర్ కే వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-భూపాలపల్లి

మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ సబ్సిడీ కోసం లబ్ధిదారులు ఈకేవైసీ చేసుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో మహాలక్ష్మి పథకానికి రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఈ కేవైసి ప్రక్రియపై పౌర సరఫరాలు, గ్యాస్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500కు గ్యాస్ ఇవ్వాలని నిర్ణయించిన నేపథ్యంలో లబ్ధిదారులు తమ రేషన్ కార్డు, ఆధార్, గ్యాస్ కనెక్షన్ నంబర్ బ్యాంక్ అకౌంట్ నంబర్, సెల్ ఫోన్ నంబర్లతో సంబంధిత గ్యాస్ ఏజెన్సీ వద్ద ఈ కేవైసి చేపించుకోవాలని ఆయన సూచించారు. మహాలక్ష్మి స్కీమ్‌లో అర్హులైన లబ్ధిదారులు గ్యాస్ ఏజెన్సీలు వద్ద ఈ కేవైసి పొందని కారణంగా సబ్సిడీ పొందడానికి ఇబ్బందులు వస్తున్నాయని, అలాంటి లబ్ధిదారులు తక్షణమే ఆయా గ్యాస్ ఏజన్సీల వద్ద ఈ కేవైసిఅప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అవగాహన కోసం ఎంపీడీఓఓ కార్యాలయాలతో పాటు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవాకేంద్రాల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల సంస్థ డీఎం రాఘవేంద్రరావు, జిల్లాలోని వివిధ గ్యాస్ ఏజెన్సీల డీలర్లు పాల్గొన్నారు.

ఉత్తమ అంగన్‌వాడీ టీచర్, ఆయాల ఎంపిక

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని సుబ్బక్కపల్లి అంగన్వాడీ టీచర్ రాచమల్ల స్వప్న, రామకష్టాపూర్ (టి) అంగన్వాడి ఆయా మహమ్మద్ ఖతీజ ఉత్తమ అవార్డులకు ఎంపిక అయినట్లు ఐసీడీఎస్ సూపర్వైజర్ సీహెచ్ సరోజన తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకొని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ భవిష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చేతుల మీదుగా ఉత్తమ అంగన్‌వాడీ టీచర్, ఆయా అవార్డును అందుకున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో టీడబ్ల్యూఓ నాగేశ్వరరావు, సీడీపీవో అవంతిక తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- కలెక్టర్ కార్యాలయంలో మహిళా దినోత్సవం
- సింగరేణి ఏరియా ఆస్పత్రిలో సిటీ స్కాన్ మిషన్ ప్రారంభం
- చిట్యాల, టేకుమట్లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-భూపాలపల్లి

మహిళల అభివద్ధితోనే దేశం పురోగతిలో ఉంటుందని, స్త్రీ లేనిదే మానవ మనుగడ లేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో స్త్రీ, శిశు సంక్షేమ దివ్యాంగులు, వయోవద్ధుల శాఖ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరై అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో మహిళలు అన్ని రంగాలల్లోనూ పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. మహిళలు ఓర్పు, సహనంతో కుటుంబాల అభివద్ధికి ఆలంబనగా నిలుస్తున్నారని చెప్పారు. మహిళలు ఎక్కడ పూజించబడతారో అక్కడ సకల దేవతలు కొలువై ఉంటారని ఆయన తెలిపారు. అనంతరం వివిధ రంగాలలో విశిష్ట సేవలందిస్తున్న మహిళలను శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ అధికారి నాగేశ్వరరావు, జెడ్పీసీఈవో విజయలక్ష్మి, మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.





కోల్‌బెల్ట్ : సింగరేణి కార్మికుల సంక్షేమానికి కషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో నూతన సిటీ స్కాన్ మిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జీఎం బళ్లారి శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా విశిష్ట అతిథిగా ఎన్‌వికె శ్రీనివాస్, డైరెక్టర్ (పాఅండ్ ఆపరేషన్స్) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణరావు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కార్మికుల సౌకర్యార్థం 3.1కోట్ల రూపాయలతో అత్యాధునిక సిటీ స్కాన్ పరికరాన్ని అందుబాటులోకి తెచ్చిందని,స్కానింగ్ యంత్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. సింగరేణి ఏరియా ఆసుపత్రిలో మిగిలి ఉన్న వివిధ విభాగాలకు సంబంధించిన వైద్య పోస్టుల నియామకానికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం డైరెక్టర్ ఎన్వికె శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కార్మికుల సంక్షేమంలో భాగంగా వైద్యంపై దష్టి సారించిందని, ఉత్పత్తితో పాటు కార్మికుల ఆరోగ్యం కూడా యాజమాన్యం బాధ్యత అని పేర్కొన్నారు. ఉద్యోగులు సమిష్టిగా కషిచేసి సంస్థ నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు.కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు కొరిమి రాజ్ కుమార్ జనరల్ సెక్రెటరీ (ఏఐటీయూసీ), ప్రాతినిధ్య కార్మిక సంఘం నాయకులు జనక్ ప్రసాద్ సెక్రటరీ జనరల్ (ఐఎన్టియుసి), టి. వెంకట్రామిరెడ్డి సీఎంఓ ఏఐ అధ్యక్షులు, పి ఓ కే టి కే ఓసీ -టు, ఎస్. కవీంద్ర డిజిఎం (క్వాలిటీ), డాక్టర్ ఎస్ .పద్మజ ఏసీఎంవో, ఎస్.జోతి ఎజిఎం, అజ్మీర్ తుకారం డీజీఎం (పర్సనల్) తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : గ్రామాల అభివద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాటు పడుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం



మండలంలోని జూకల్, చిట్యాల, జడల్‌పేట, అందుకుతండా, వెంచరామి, గ్రామాలలో కోటి రూపాయల అభివద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. సీసీ రోడ్లు, భవన నిర్మాణాల కోసం ప్రహరీ గోడల కోసం పంచాయతీరాజ్ శాఖ, ఎస్‌డీఎఫ్ నిధుల నుండి 80 లక్షలు ఈజీఎస్ నిధుల నుండి20 లక్షలు మొత్తం కోటి రూపాయలు మహిళ సమైక్య భవనాలు, సీసీ రోడ్లు, పాఠశాల ప్రహరీ గ్రామ పంచాయతీ ప్రహరీ గోడలకు ఆయన శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మహిళ సంఘాల సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఖాజామొయినుద్దీన్, ఎంపీడీవో రామయ్య, డీఈ వెంకటేశ్వరు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, గుమ్మడి శ్రీదేవి, గుట్ల తిరుపతి, పులి తిరుపతిరెడ్డి, సమ్మయ్య ముకిరాల మధువంశీకృష్ణ, దొడి కిష్టయ్య, మూల శంకర్‌గౌడ్, బుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన ప్రతి గ్యారెంటీని అమలు చేస్తుందనిఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని వెలిశాల ప్రాథమిక ఆసుపత్రి ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.5 లక్షలు, 108 వెహికల్ పార్కింగ్ షెడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలు, వెలిశాలలో ఖబరస్తాన్ ప్రహరీ నిర్మాణానికి రూ.10 లక్షలు, తారు రోడ్డు నిర్మాణానికి రూ.2 కోట్ల అభివద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ విజయలక్ష్మి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బండ శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూనెటి రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు

నవతెలంగాణ-భూపాలపల్లి

మహిళలు అన్ని రంగాలలో రాణించాలని మునిసిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మహిళా పారిశుద్ధ్య కార్మికులకు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డుతో పాటు శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలను ఆకాశంలో సగం అవనిలో సగం అంటారు. అటువంటి మహిళా లోకం శక్తికి ప్రతీకగా నిర్వహించే పండుగ అన్నారు. మహిళలంతా సంతోషంగా జరుపుకునే వేడుక, మహిళా సాధికారత దిశగా నడిపించటం కోసం నిర్వహించే సంబరమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని వివరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్మిక ఉద్యమం నుండి పుట్టుకొచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ టి రాజేశ్వర్, మెప్మా అధికారి వేములవాడ రాజేశ్వరి, ఇంచార్జ్ ఏఈ మానస, కౌన్సిలర్లు కురిమిళ్ళ రజిత శ్రీనివాస్, చల్లా రేణుకతో పాటు మహిళలు పాల్గొన్నారు.



ఔట్ సోర్సింగ్ నర్సింగ్ ఉద్యోగులకే మొదటి ప్రాధాన్యమివ్వాలి



మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ యూనియన్ నాయకులు గాదె రమేష్, ఎండీ ఫజల్

నవతెలంగాణ-ములుగు

వైద్య ఆరోగ్య శాఖలో చేపట్టిన ప్రస్తుత నియామకాలను అవుట్ సోర్సింగ్‌లో పని చేస్తున్న నర్సింగ్ ఆఫీసర్లకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ యూనియన్ నాయకులు గాదె రమేష్, ఎండీ ఫజల్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, జిల్లా ఆస్పత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జగదీష్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి వారు విధులు నిర్వర్తించినారని, వాళ్లకు రెగ్యులర్ పోస్టుల్లో ప్రభుత్వం వేటేజ్ కల్పించిందని, ఇప్పుడు చేపట్టబోయే ఎన్హెచ్ఎం నియమాలలో కూడా అదే తరహాలో భర్తీ చేయాలని కోరారు. ఇంతకు ముందు నర్సింగ్ చదివిన నర్సింగ్ విద్యార్థులు 1200మార్కులు ఒక స్లాబ్ గాను, తర్వాత జీఎన్ఎం చేసిన వారు 1900మార్కులు గాను ఇప్పుడు చేస్తున్న నర్సింగ్ విద్యార్థులకు 2900 ఉండటం వల్ల ఒకే చదువు చదివినప్పటికీ మార్కుల్లో వ్యత్యాసం ఉండడం వలన మెరిట్ ఆధారంగా ఎంపిక చేయబడుతుందని అధికారులు చెప్పడం వల్ల ఇంతకుముందు చదివిన నర్సింగ్ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు.ఉమ్మడి భూపాలపల్లి జిల్లా ఉన్నప్పుడు నియమింపబడ్డ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలగించడం అన్యాయం అని ఆందోళన వ్యక్తం చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అందించిన వైద్య సేవలను ఉన్నతాధికారులు గుర్తించి న్యాయం చేయాలని కోరారు. ములుగు జిల్లా అస్పత్రిలోని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సర్దార్, వేణు నాయక్, తిరుపతి, వంగ రాజయ్య, కుమార్, రమేష్, రవి, విజయ్ పాల్గొన్నారు.

సింగరేణి గిరిజన ఉద్యోగ సంఘాల విలీన ప్రయత్నం విఫలం



- ఓ గిరిజన ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ కర్ణ

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

మూడేండ్ల క్రితం సింగరేణిలోని గిరిజన ఉద్యోగుల సంఘం రెండు గ్రూపులుగా విడిపోయి ఎవరికి వారే విడివిడిగా కార్యకలాపాలు నిర్వ హి స్తున్న నేపథ్యంలో సింగరేణి సి అండ్ ఎండీ ఎన్. బలరాం సూచన మేరకు రెండు గ్రూపుల విలీ నానికి చేసిన ప్రయత్నం విఫలమైందని ఒక గ్రూప్ కు చెందిన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ కర్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వివరాలు వెల్లడించారు. ఒక గ్రూపునకు నేతత్వం వహిస్తున్న తాను, ఇంకో గ్రూపుకు నేతత్వం వహి స్తున్న భాస్కర్‌నాయక్, భూక్య నాగేశ్వరరావు, పంతులునాయక్ తదితరులతో మాట్లాడి గత వారం ఒక మీటింగ్ ఏర్పాటు చేసుకున్నట్టు తెలిపారు. అయితే ఈ మీటింగ్‌లో సింగరేణిలోని గిరిజన ఉద్యోగులందరికీ సమాచారమిచ్చి ఒక మీటింగ్ ఏర్పాటు చేసుకొని ఎన్నికలు పెట్టుకొని గెలిచిన వారి తో అసోసియేషన్ నడిపిద్దామని చెప్పినట్టు తెలిపారు. సింగరేణిలోని గిరిజనులు ఎవరైనా ఈ ఎన్నికల్లో పోటీ చేయొచ్చు, సీక్రెట్ బ్యాలెట్ ద్వారా గెలిచినవారు అసోసియేషన్ నడిపించవచ్చని ప్రతి పాదించగా ఇంకో వర్గం వారు వ్యతిరేకించారని పేర్కొన్నారు. ఆంధ్ర ఉద్యోగి గోళ్ల రమేష్ పోటీని తాము వ్యతిరేకిస్తామని, సీక్రెట్ బ్యాలెట్ పద్ధతి కాకుండా మొదటగా ఏరియా కమిటీలు వేయాలి, ఏరియా కమిటీల వాళ్లు మాత్రమే సెంట్రల్ కమిటీని ఎన్నుకోవాలి అని నిబంధనగా చెప్పారు. అంతే కాకుండా ఒకటిగా ఏర్పడిన అసోసియేషన్‌ను మా రిజిస్ట్రేషన్ మీద నడపాలి.

ఎన్నికలు జరగడానికి ముందే మీ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ ను రిజిస్టర్ ఆఫీసుకు వెళ్లి క్యాన్సల్ చేపించి మాకు చూపించాలి అని కూడా నిబంధన విధించారు. దీన్ని మా వర్గం పూర్తిగా వ్యతిరేకించిందని వివరించారు. ఈ విధంగా సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘంలోని రెండు గ్రూపుల విలీన ప్రక్రియ విఫలమైంది. ఈ విషయాన్ని సింగరేణి యాజ మాన్యం కూడా గమనించాలని తెలిపారు. అతి కొద్ది రోజుల్లో తాము ఒక జనరల్ బాడీ మీటింగ్ పెట్టుకుని మా గ్రూపునకు సంబంధించిన కొత్త కమిటీని ఎన్నుకోబో తున్నామని, ఆ ఎన్నికలలో సింగరేణి గిరిజన ఉద్యోగులు ఎవరైనా పోటీ చేయవచ్చని తెలిపారు.

నేడు ఉచిత శిక్షణ ప్రవేశ పరీక్ష

అభ్యర్థులు బ్లాక్ పెన్ మాత్రమే వాడాలి

హాల్ టికెట్, ఆధార్ కార్డుతో పరీక్షకు

గంట ముందు హాజరు కావాలి

షెడ్యూల్డ్ కులాల అభివద్ధి సంస్థ అధికారి రవి

నవతెలంగాణ-ములుగు

షెడ్యూల్డ్ కులాల అభివద్ధి సంస్థ ద్వారా ఐదు నెలల పాటు వివిధ ఉద్యోగాల కోసం నిర్వహించే పోటీ పరీక్షలకు షెడ్యూల్డ్ క్యాస్ట్ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఆదివారం ఉదయం 11గంటల నుంచి ఒంటిగంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్టు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివద్ధి సంస్థ అధికారి టి రవి, ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ గౌరవ సంచాలకులు డాక్టర్ కె జగన్ మోహన్‌లు శనివారం తెలిపారు. హాల్ టికెట్లపై ఫోటో సరిగా ముద్రిత కాకుంటే ఫోటో అతికించి గెజిటెడ్ అధికారితో సంతకం చేయించుకోవాలని సూచించారు. అభ్యర్థులు బ్లాక్ పెన్ మాత్రమే రాయాలని, హాల్ టికెట్స్, ఆధార్ కార్డు వెంట తీసుకొని గంట ముందే హాజరు కావాలని వారు తెలిపారు.

గణపేశ్వరునికి మహాన్న పూజ

పాల్గొన్న ములుగు సీనియర్ సివిల్ జడ్జి

నవతెలంగాణ-గణపురం



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం కోటగుళ్ల గణపేశ్వర స్వామికి కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న పూజ నిర్వహించారు. పరకాల లలిత నర్సింగ్‌హోం నిర్వాహకులు డాక్టర్ లలితాదేవీ రాజేశ్వం ్రపసాద్ దంపతులు మహ అన్న పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో ములుగు సీనియర్ సివిల్ జడ్జి తుమ్మల మాధవి పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు నరేష్ భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

పస్రా అడవుల్లోకి 113 రకాల పాములు వదిలివేత

నవతెలంగాణ-ములుగు



ములుగు ఫారెస్ట్ కార్యాలయంలో ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్స్ సొసైటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో శనివారం అటవీశాఖ సిబ్బందికి విష పూరిత పాములు, విషం లేని పాములు గురించి జిల్లా అటవీశాఖాధికారి రాహుల్ కిషన్ జాదవ్ సమక్షంలో అటవీ శాఖ సిబ్బందికి వివరించారు. వివిధ ప్రాంతంలో సేకరించిన 113 రకాల పాములను పస్రా సమీపంలోని అటవీ ప్రాంతంలో వదిలి వేసినట్లు ములుగు అటవీ క్షేత్రాధికారి డోలి శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓడి శంకర్, డిప్యూటీ ఆర్వోలు ఎఫ్ఎస్ఓలు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

'రమేష్'ను అభినందించిన మంత్రి దుద్దిళ్ల

నవతెలంగాణ-మల్హార్‌రావు



కాటారం మండలంలోని ధన్వాడ గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు సుంకు రమేష్ ఇటీవల హైదరాబాద్ బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాల యంలో వైద్య రత్న నేసనల్ అవార్డును బీఎస్‌పి జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకష్ణ చేతుల మీదుగా అందుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు రమేష్‌ను అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో అల్లాడి శ్రీనివాస్, చంద్రమొగిలి, మహేష్,నరేశ్ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలి

నవతెలంగాణ-చిట్యాల



కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లి అన్ని వర్గాల ప్రజలకు అందేలా కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిశిధర్ొ ఒడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్య క్షుడు బుర్ర వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీజేపీ కార్యకర్తల సమా వేశానికి ఆయన హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12న హైదరాబాదులో జరిగే అమిత్ షా బూత్ కమిటీ, ఆ పైస్థాయి వారితో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కోకన్వీనర్ లింగంపల్లి ప్రసాద్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, మండల ఉపాధ్యక్షులు గజనాల రవీందర్, బీజేవైఎం మండల అధ్యక్షులు మైదం శ్రీకాంత్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రాయిని శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు శ్రావణ్ పాల్గొన్నారు.

మహిళా సదస్సుకు పంపేందుకు ఏర్పాట్లు చేయాలి

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి



ఈ నెల 12వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహిళా సదస్సుకు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులను పంపేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 12న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో లక్ష మంది స్వయం సహాయక మహిళలతో మహిళా సదస్సు నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లా నుంచి మహిళలు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ సదస్సుకు మున్సిపాలిటీతో పాటు అన్ని మండలాల నుంచి మహిళా సంఘాల సభ్యులను పంపేందుకు ఏర్పాట్లు చేయాలని, వారు వెళ్లేందుకు బస్సులను ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సి పాలిటీతో అన్ని మండలాల్లో ఎంపీడీవోలు పర్య వేక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు. సదస్సులో పాల్గొనే మహిళలకు ఐడీ కార్డులు జారీ చేయాలని ఆదేశించారు. వారు తిరిగి క్షేమంగా వచ్చే వరకు రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమ పర్యవేక్షణ బాధ్యతలు డీఆర్డీఓ నరేష్‌కు అప్పగించినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించాలి

డీపీఎంఓ సంజీవరావు

ఆశా, ఏఎన్ఎం,

ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన

నవతెలంగాణ-తాడ్వాయి



జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11 నుంచి కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం (లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపె యిన్) 2024 అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు డీపీఎం సంజీవరావు తెలిపారు. శనివారం కాటా పూర్ పీహెచ్‌సీలో ఆశా, ఏఎన్ఎం, హెల్త్ సూపర్వై జర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కుష్టు వ్యాది .గ్రస్తుల గుర్తింపు కార్యక్రమం ఈ నెల 11 నుంచి 24వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రతి సబ్ సెంటర్‌కు సంబంధించిన ఆరోగ్య కార్యకర్త, సూపర్వైజర్ ఈ సర్వే కార్యక్రమంలో స్వయంగా పాల్గొని పర్యవేక్షించాలని సూచించారు. సర్వే రిపోర్ట్‌ను ఉదయం 11 గంటల వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్లకు తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రజిత హెచ్ ఈఓ సమ్మయ్య, ఏఎన్ఎంలు రాజేశ్వరి, గంగమ్మ, చంద్రకళ, పుష్పలత పాల్గొన్నారు.

చిట్యాల ఎస్సైగా జి శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల ఎస్ఐగా జి శ్రావణ్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పని చేసిన జంగిల్ రమేష్ భూపాలపల్లి సీసీఎస్‌కు బదిలీపై వెళ్లగా భూపాలపల్లి సీసీఎస్‌లో పని చేసిన శ్రవణ్‌కుమార్‌ను అధికారులు చిట్యాల పోలీస్ స్టేషన్‌కు నియమించగా బాధ్యతలు చేపట్టారు.

ఎస్సైకి గిరిజన నాయకుల సన్మానం

నవతెలంగాణ-మహాముత్తారం

మహా ముత్తారం ఎస్సై ఎస్సై మహేందర్ కుమార్‌యాదవ్‌ను శనివారం గిరిజన సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన నాయకులు రూబీన్ నాయక్, దేవ్‌సింగ్ నాయక్ పాల్గొన్నారు.

నేడు మహిళ దినోత్సవ వేడుకలు

సర్వర్ చారిటబుల్ ట్రస్ట్,

ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేడుకలు

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

నవతెలంగాణ-ములుగు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు (ఆదివారం) ములుగు జిల్లా కేంద్రంలోని సాధన స్కూల్ ప్రక్కన గ్రౌండ్‌లో ఉదయం 10:30గంటలకు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ ఛైర్మన్, సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ తెలిపారు. శనివారం రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తస్లీమా మాట్లాడారు. మహిళల సాధికారిత, చట్టాలపై అవగాహన, స్వయం సహాయక రంగాలలో రాణించడం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలతో పాటు సాంకతిక కార్యక్రమాలు నిర్వహించినున్నట్టు తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

జర్నలిస్టుకు ఆర్థికసాయం

నవతెలంగాణ-ములుగు

మండలంలోని ఇంచర్ల గ్రామానికి చెందిన వీ6 రిపోర్టర్ రమేష్ గత కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న భారత జాగతి ములుగు జిల్లా అధ్యక్షులు, డాక్టర్ పోరిక రవీందర్ శనివారం జర్నలిస్టు ఇంటికి వెళ్లి అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.5వేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిన రైతుల కళ

మంత్రి సీతక్క చేతుల మీదుగా నేడు

దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ నీటి విడుదల

యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ

అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్‌రెడ్డి

నవతెలంగాణ-ములుగు



ములుగు మండలంలోని కోడిశెల కుంట, గుర్తుర్ తండా, రామచంద్రాపూర్, ముద్దనూరు తండా,మల్లంపల్లి,దేవనగర్ గ్రామా లకు దేవాదుల లిఫ్ట్ ఇరిగే షన్ ద్వారా పంచా యతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరై నీటి విడుదల కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఎందరో రైతుల కల నెరవేరుతున్నందున రైతులు మల్లంపల్లి కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు, అభిమా నులు, అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి సీతక్కకు ఘన స్వాగతం పలికి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.